



# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 290 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 1 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## నంది అవార్డుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

నంది అవార్డు పేరును మారుస్తూ గద్దర్ అవార్డుగా ప్రకటన

నంది అవార్డులు కాదు గద్దర్ అవార్డులు ఇస్తాం : సీఎం



2

## నేడు గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణం చేయనున్న కేసీఆర్

భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారించిన అసెంబ్లీ వర్గాలు



2

## మరోసారి ట్రాఫిక్ చలాన్ల రాయితీ గడువు పెంపు


ఫిబ్రవరి 15 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ



2

## ఫిబ్రవరి రెండో వారంలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలు

ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం



2






## స్పెషల్ ఆఫీసర్స్ అధీనంలోకి

# గ్రామ పంచాయితీలు

తెలంగాణలో ముగిసిన సర్పంచుల పదవీకాలం

అన్ని గ్రామ పంచాయితీలలో నెలకొన్న హడావిడి




తెలంగాణ సర్పంచ్‌లకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నేటి నుండి (గురువారం) నుంచి తమ స్థానంలో ప్రత్యేక అధికారులు బాధ్యత తీసుకోవడంపై సర్పంచ్ లు అభ్యంతరం వ్యక్తం చేస్తే కోర్టును స్టే కోరారు అయితే అందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది.

7

## హోంగార్డుల నియామకాలను

# వెంటనే చేపట్టాలి


ట్రాఫిక్ నియంత్రణలో మరింత మంది సేవలు అవసరం : సీఎం రేవంత్ రెడ్డి

వేరే విభాగాల్లో చేస్తున్న హోంగార్డులను సైతం ట్రాఫిక్ కి రప్పించాలని ఆదేశాలు

హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణను పోలీస్ విభాగం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించేందుకు వెంటనే తగినంత మంది హోంగార్డుల నియామకాలు చేపట్టాలని, మూడు నెలల్లోగా ఈ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు రేవంత్ రెడ్డి. వివిధ విభాగాల్లో పని చేస్తున్న హోంగార్డులను వెంటనే ట్రాఫిక్ విభాగానికి తిరిగి రప్పించాలి. వెంటనే ట్రాఫిక్ నియంత్రణ విధులకు వారి సేవలను వాడుకోవాలని, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో (పీక్ అవర్స్) లా అండ్ ఆర్డర్ పోలీసులను గ్రేటర్ సిటీ ట్రాఫిక్ కంట్రోల్ విధులకు వినియోగించుకోవాలన్నారు. ఇప్పుడున్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల స్థాయిని అప్ గ్రేడ్ చేయాలి. సరిపడే సంఖ్యలో సిబ్బంది ఉండేలా స్టేషన్లను పునర్వ్యవస్థీకరించాలని ఆయన పేర్కొన్నారు. సిటీలో రహదారులు, జంక్షన్ల విస్తరణపై దృష్టి పెట్టాలి. రద్దీ ఎక్కువగా ఉండే జంక్షన్లలో ఎల్బీ నగర్ జంక్షన్

మిగతా 2 లో






ఇంటర్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లలో

# ఇంటర్ బోర్డు

వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రాక్టికల్ షెడ్యూల్డ్ విడుదల

9 లక్షలకు పైగా పరీక్షలకు హాజరువనున్న విద్యార్థులు

తెలంగాణ బ్యూరో, జనవరి 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పరీక్ష ఫీజు గడువు ముగియటంతో ఈసారి పరీక్ష రాయబోయే విద్యార్థుల సంఖ్యతో పాటు ఎగ్జామ్ సెంటర్ల వివరాలను పేర్కొంది. ఈ ఏడాది 9 లక్షల మందికిపైగా విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నట్లు తెలిపింది. ఇందులో 4,78,527 మంది ఫస్ట్ ఇయర్ విద్యార్థులు, 4,43,993 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉన్నారు. మొత్తం కలిపి 9,22,520 మంది విద్యార్థులు

మిగతా 2 లో



## శాసనమండలిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారం

.. వివరాలు 2లో



2 లో..

## సీఎం రేవంత్ రెడ్డి తొలి పర్యటన ఇంద్రవెల్లి నుండే

ఫిబ్రవరి 2న ఉండనున్న ఇంద్రవెల్లి బహిరంగ సభ

నాగోబా దేవతల దర్శించు

సందర్భంగా మంత్రి సీతక్క వెల్లడి

తీన్మార్
తెలుగు దినపత్రిక

# పెరుగుతున్న పోషకాహార లోపం

ఆధునిక ప్రపంచం వివిధ రంగాల్లో శరవేగంగా ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఒకవైపు అంతరిక్ష ప్రయోగాలు విజయవంతంగా సాగుతున్నా, మరోవైపు ఆకలి కేకలు వినిపిస్తూనే ఉన్నాయి. జనాభాలో చాలా మంది తగిన పోషకాహారానికి నోచుకోలేకపోతున్నారు. కొందరు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఇప్పటికీ అక్కడక్కడా ఆకలి చావులు నమోదవుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం రోజుకు 1.25 డాలర్లు (సుమారు రూ.89) లేదా అంతకంటే తక్కువ మొత్తం సంపాదన ఉన్నవారిని పేదలుగా పరిగణిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 750 కోట్లకు పైగా ఉంటే, సుమారు 140 కోట్ల మంది రోజుకు కనీసం రూ.89 సంపాదనైనా లేని పేదరికంలో మగ్గుతున్నారని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. వీరిలో ఎక్కువ మంది అభివృద్ధి చెందుతున్న దేశాలు, వెనుకబడిన దేశాల్లోనే ఉన్నారు. పేదరికంలో మగ్గుతున్న వారిలో అత్యధికులు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోని సన్నకారు రైతులేనని కూడా ప్రపంచబ్యాంకు లెక్కలు చెబుతున్నాయి. ఇక ఉద్యోగాల్లోని అస్థిర పరిస్థితుల వల్ల అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం చాలా మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఆహార ధాన్యాలను భవిష్యత్తు అవసరాల కోసం నిల్వ చేసుకునేందుకు తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలా దేశాల్లో దాదాపు 40% మేరకు తిండి గింజలు వినియోగానికి పనికి రాకుండా నాశనమైపోతున్నాయి. ఈ పరిస్థితి ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. యుద్ధ పరిస్థితులు, సంఘర్షణలతో అతలాకుతలమవుతున్న దేశాల్లోనూ జనం ఆకలితో అలమటిస్తున్నారు. మరోవైపు మార్కెట్లలో అస్థిరతల వల్ల ఆహార ధాన్యాలు, ప్రధానమైన పంటల ధరలు ఒక్కోసారి విపరీతంగా పెరగడం, ఒక్కోసారి విపరీతంగా పడిపోవడం వల్ల కూడా తాత్కాలికంగా చాలా మంది ఆకలితో అలమటించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

దేశ వ్యాప్తంగా పిల్లల్లో పోషకాహార లోపం

దేశ వ్యాప్తంగా పిల్లల్లో పోషకాహార లోపం పెరుగుతోందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. నీతిఆయోగ్ విడుదల చేసిన మల్టీ డైమెన్షియల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం గుజరాత్‌లో 38.09% కుటుంబాలు పోషకాహార లోపంతో బాధపడుతున్నాయి. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ లాంటి వెనుకబడిన రాష్ట్రాలు గుజరాత్ కంటే మెరుగ్గా ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో గుజరాత్ నాలుగో స్థానంలో ఉంది. 39% పిల్లలు వయసుకు తగ్గ బరువు లేరని నివేదిక బయట పెట్టింది. 2021లో పశ్చిమబెంగాల్‌లో 27.3%, గుజరాత్‌లో 38.9% కుటుంబాలు పోషకార లోపంతో బాధ పడుతున్నాయి. గుజరాత్‌లో ప్రతి 100 మందిలో ముగ్గురు పోషకార లోపంతో బాధపడుతున్నారు. గృహ నిర్మాణంలో కూడా గుజరాత్ వెనుకబడి ఉందని నీతిఆయోగ్ తెలిపింది. గుజరాత్‌లో 23.30% జనాభాకు గృహ వసతి లేదని వెల్లడించింది. హర్యానా, పంజాబ్, కేరళ కంటే గుజరాత్ వెనుకబడి ఉందని తెలిపింది.

ఐదేళ్ల క్రితం కంటే ఇప్పుడు పిల్లలు ఎక్కువ పోషకాహార లోపంతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) తాజా గణాంకాలు చెబుతున్నాయి. 2019- 20లో సేకరించిన డేటా ఆధారంగా తాజా నివేదికను తయారు చేశారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తికి ముందు 22 రాష్ట్రాల్లో మాత్రమే ఈ సర్వే జరిపారు. మిగతా రాష్ట్రాల్లో లాక్‌డౌన్ ముగిసిన తరువాత సర్వే చేశారు. కాబట్టి ఆ రాష్ట్రాల్లో ఫలితాలు మరింత ఘోరంగా ఉండొచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దాహోద్‌లాంటి మారుమూల ప్రాంతాల్లో పోషకాహార సమస్య అంతకుముందు నుంచే ప్రారంభమైందని విశ్లేషకులు అంటున్నారు. 2015- 16 సర్వేతో పోలిస్తే ఈ జిల్లాల్లో పిల్లల్లో పోషకాహార సమస్య బాగా పెరిగింది. ఐదేళ్లకన్నా చిన్న పిల్లల్లో పోషకాహార లోపం 44% నుంచీ 55 శాతానికి పెరిగింది. బరువు తక్కువ పిల్లల శాతం 7.8 నుంచి 13.4కు పెరిగింది.

పెరుగుతున్న ఆకలి రాజ్యాలు

ప్రపంచ వ్యాప్తంగా ఆకలి రాజ్యాలు పెరుగుతున్నాయి. సుమారు 828 మిలియన్ల ప్రజలు అంటే జనాభాలో 10% మంది తిండి కోసం అలమటిస్తున్నారు. ప్రతి రాత్రి ఖాళీ కడుపుతో నిద్రకు ఉపక్రమిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆకలి బాధితుల సంఖ్య 46 మిలియన్లు ఎగబాకినట్లు యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ లెక్కలు చెబుతున్నాయి. ఇందులో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఆకలితో బాధపడుతున్న వారిలో మూడింట రెండవ వంతు మంది మహిళలు. సుమారు 80% మంది వాతావరణ మార్పులకు గురయ్యే ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అందుకే ప్రపంచ ఆకలి స్థాయిల గురించి అవగాహన కల్పించేందుకు 'ది హంగర్ ప్రాజెక్ట్' అనే లాభరహిత సంస్థ మే 28ని 'ప్రపంచ ఆకలి దినోత్సవం' గా ప్రకటించింది. ఆకలి అనేది పేదరికంతో ముడిపడి ఉన్న సమస్య. చాలా మంది ప్రజలు ఆకలితో మగ్గిపోవడానికి పలు కారణాలున్నాయి. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులు, సంఘర్షణలు, పేదరికం, పోషకాహారం లేకపోవడం ఇలాంటివన్నీ ఆ కోవలోకి వస్తాయి. ఎక్కువ కాలం ఆకలితో జీవించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా చిన్నారుల్లో శారీరక, మేధోపరమైన లోపాలు ఉత్పన్నమవుతాయి. రోజువారీ ఆహారంలో తీసుకోవాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ తక్కువ క్యాలరీల్లో తీసుకోవడాన్ని పోషకాహార లోపంగా పరిగణిస్తారు. 2018 వరకు ఆకలి సూచీలో తగ్గుదల కనిపించింది. అయితే 2019- 2021 మధ్య కాలంలో పోషకాహార లోపంతో బాధపడే వారి సంఖ్య 150 మిలియన్లు పెరిగింది. సంఘర్షణలు, వాతావరణ మార్పులు, ఆర్థిక మందగమనం సహా కోవిడ్ మహమ్మారి ప్రబలడం కూడా ఈ పెరుగుదలకు కారణమని తెలుస్తోంది. 'ఆకలి' బాధలకు ప్రధాన కారణాలు ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ఆహార ధరల సూచీ ప్రకారం 2019- 2022 మధ్య కాలంలో ఆహార ధరలు విపరీతంగా పెరిగాయి. 95.1 పాయింట్లుగా ఉన్న సూచీ 143.7 పాయింట్లకు చేరింది. ఇది వివిధ ఆహార ఉత్పత్తులను పరిగణనలోకి తీసుకొని నిర్ణయిస్తారు. వాటిలో చక్కెర, మాంసం, ధాన్యాలు, పాల ఉత్పత్తులు, వెజిటబుల్ ఆయిల్స్ ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆహార వస్తువుల ధరలు కూడా పెరిగాయి. వీటి పెరుగుదల ఒక్కో దేశంలో ఒక్కో రకంగా ఉంది. కొన్ని దేశాలు ఉత్పత్తులపై వినియోగదారులకు సబ్సిడీలు ఇస్తుంటాయి.

## జోరుగా నల్ల మట్టి

# అక్రమ రవాణా



- అధికారులే అండగా యాదేచ్ఛగా రవాణా......??
- మట్టి దందా కు కేరాఫ్ గా పాలకవీడు మండలం.
- నిద్రిస్తున్న నిఘా వ్యవస్థ.....మొద్దు నిద్రలో సంబంధిత అధికారులు....!!
- చక్రం తిప్పుతున్న షాడో నాయకులు....!!!
- పలుసార్లు పత్రికలలో కథనాలు వెలువడిన నో యాక్షన్....?
- అధికారులకు ముడుపులు..దందా పరులకు కాసులు అంటూ జోరుగా మండల ప్రజల చర్చ
- కొంత మంది నాయకులు అక్రమ దందా కు పూర్తిగా సహకరిస్తున్నట్లు మండలంలో జోరుగా చర్చ
- ఇటుక బట్టీలకు మట్టి రవాణా....?మండలంలో ఇంత జరుగుతున్న అధికారులు ఎమ్ చేస్తున్నారని ప్రశ్నిస్తున్న ప్రజలు...!
- ఇకనైనా అధికారులు స్పందించి అక్రమ దందాలపై ఉక్కు పాదం మోపుతారా...?
- నాయకులతో మమేకమై రైట్ రైట్ అంటారా వేచి చూడాలి
- రాత్రి స్టేషన్ ముందు ఉన్న టిపర్ మాయం ఎలా అయినది
- టిపర్ వదిలేసినా అధికారికి భారీ ముడుపులు ముట్టినట్టు రైతుల ఆరోపణలు
- టిపర్ వదిలేసినా అధికారికి నాయకుల అండదండలు గట్టిగానే ఉన్నాయి అని మండల ప్రజలు గుసగుసలు

పాలకవీడు, జనవరి 31(తీన్మార్ న్యూస్):!పాలకవీడు మండలం లోని జాన్ పహాడ్ చెరువులో నీ సారవంతమైన మట్టిని డిసెంబర్ 15,16, 17 తేదీలలో రైతుల పొలాలకు వేల ట్రిప్పులు తోలుకోవటం జరిగినది. ఇదే అదునుగా భావించిన కొందరు అక్రమార్కులు దిర్సించెర్ల, శెట్టిపాలెం ఇటుక బట్టీల యజమానులతో మట్టి తోలుటకు కాంట్రాక్ట్ కుదురచుకొని, టిప్పర్లతో తొలకం చేస్తుండగా ప్రముఖ పత్రికలలో వచ్చిన వార్తల ఆధారంగా జాన్ పహాడ్ గ్రామ ప్రజలు, సొసైటీ సభ్యులు డిసెంబర్ 18రాత్రి జాన్ పహాడ్ చెరువు వద్ద గొడవ చేయగా, ఆ వీడియో లు సోషల్ మీడియా లో రావడం జరిగింది. పెద్ద గొడవలు జరగ కుండా ఉండాలని రెండు టిప్పర్లు, జె సి బి ని తీసుకొచ్చి పాలక వీడు స్టేషన్ లో ఆ రాత్రి ఉంజటం. జరిగింది. అధికారులు ఆ మట్టి తొలకం ఆపి వేయటం జరిగింది. ఇది జరగటానికి ముందు కొత్త తండా గ్రామానికి చెందిన రైతు పొలంలో సుమారు వేయి ట్రిప్పులు డంపు చేసి ఉన్న మట్టి ని ఇప్పుడు ఇటుకల బట్టీ కి పంపిస్తున్నారు.

**కొత్తరకం దందా కు అంతా సిద్ధం**

రైతు పొలంలోని మట్టి డంపు ను ఇటుకల వ్యాపారికి పంపి, రైతుకు మళ్ళీ చెరువు నుండి మట్టి తోలే ఒప్పందం తో మట్టిని ఇటుకల






వ్యాపారికి పంపుతున్నారని, ఇదంతా మండలంలో ని ఒకరిద్దరు ప్రముఖ నాయకుల చక్రం తిప్పుతున్నారని ప్రజలు బహాటంగా చర్చించు కొంటున్నారు.

**అధికారుల కనుసంధాన్లో రాత్రికి రాత్రే దందా**

రాత్రికి రాత్రే బారి టిప్పర్లతో, ట్రాక్టర్లతో మట్టిని తోలుతున్నారు. ప్రతి రోజు కొన్ని వందల టిప్పర్లు మట్టిని రాత్రికి రాత్రే తరలిస్తున్నారు జలవనరుల శాఖ రెవిన్యూ శాఖ అనుమతి లేకుండానే మట్టిని





తరలిస్తున్నారు జానపహాడ్ గ్రామానికి అనుకోని ఉన్న చెరువు లో ఉన్న సారవంతమైన మట్టిని మాఫియా తోడేస్తున్న అధికార యంత్రంగం తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడంపై విమర్శలు వస్తున్నాయి. దందా అంత అధికారుల కనుసన్నలో జరుగుతుందనే అభిప్రాయలు వ్యక్తమవుతున్నాయి.

**రైతులు సమాచారం ఇచ్చిన పట్టించుకోని అధికారులు**

వేసవి కాలంలో పంట పొలాలు కోసినాక రైతుల పొలాలకి తోలుకుందాం అనుకుంటున్నా చుట్టు పక్కల రైతులు ఇంతలోనే మట్టి మాఫియా రాయులు గద్దలాగా వచ్చి చెరువు మట్టిని ఇటీకా బట్టీలకు తరలించుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. సంబందించిన అధికారులకు సమాచారం అందించిన ఫలితం లేకుండా పోయింది మాఫియా రాయుల దగ్గర అధికారులు ముడుపులు తీసుకొని సమాచారం ఇస్తే చూస్తాంలే అన్ని సమాధానంతో కాలం గడుపుతున్నారని రైతులు వాపోతున్నారు.

**రాత్రికి రాత్రే తవ్వకాలు**

మట్టి తవ్వకాలు తరలింపు అంతా అర్ధరాత్రి వేళల్లోనే చేపడుతున్నారు అధికారుల నిఘా తక్కువ ఉండడంతో రాత్రి 7 గంటల నుంచి తెల్లవారుజాము వరకు నల్లమట్టిని తరలిస్తున్నారు. జానపహాడ్ నుంచి దామరచర్ల, మిర్యాలగూడ శెట్టి పాలెం ఇటుక బట్టీలకు మట్టిని తరలించి ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతున్నారు. తమ ప్రాంతంలోని సహజ వనరులైన మట్టిని మా పొలాలలో తోలుకోకుండా ఇతర ప్రాంతాలకు తరలించడంపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్, రెవిన్యూ జలవనరుల శాఖ అధికారుల కన్నుసందాలో ఈ దందా అంత సాగుతుందని చుట్టుపక్కల రైతులు గట్టిగానే ఆరోపిస్తున్నారు అధికారులు మాత్రం మాకు ఏం తెలియనటుగా వ్యవరస్తున్నారు పోలీస్ శాఖ పట్టుకొచ్చిన మట్టి టిపర్లను వదిలేయడంలో ఆంతర్యం

# రాజపేట మండల ఫిషర్ మెన్ అధ్యక్షులుగా రాపాక తిరుపతి

రాజాపేట, జనవరి 31(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ అనుబంధ సొసైటీ అయిన తెలంగాణ ప్రదేశ్ ఫిషర్ మెన్ కాంగ్రెస్ మండల ఛైర్మెన్ గా రాజపేట మండలం, బసంతాపురం గ్రామానికి చెందిన రాపాక తిరుపతి నియమితులయ్యారు. బుధవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నాడు. వైస్ చైర్మన్ గా నమిల గ్రామానికి చెందిన బోయిని తిరుపతిని నియమించగా ఆయన కూడా



నియామక పత్రాన్ని అందుకున్నాడు. జిల్లా చైర్మన్ సామల ధర్మరాజు ముదిరాజ్, వైస్ చైర్మన్ జానకిరామ్ లు నియమించగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కరిగే, సోనియా గాంధీ రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల ఆశీస్సులతో రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్ సూచనల మేరకు నియమించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్యతో పాటు పలువురు అభినందించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రాజపేట మండల యువజన విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇంజ నరేష్, పిట్టల జయ రాములు, గౌర బక్కులు, ఇతర రాజపేట మండల నాయకులు చైర్మన్ రేపాక తిరుపతి, వైస్ చైర్మన్ బోయిని తిరుపతి లను సత్కరించి అభినందించారు. నమ్మకంతో తనకిచ్చిన పదవులకు చైర్మన్ వైస్ చైర్మన్ లు తెలిపారు.

# జర్నలిస్ట్ కి ఆర్థిక సహాయం అందజేత



**- రూ.10000/- అందజేసిన వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్**

రామన్నపేట, జనవరి 31(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలలోని ప్రముఖ జర్నలిస్ట్ ఎటెల్లి శ్రీనివాస్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదం జరిగి కాలు విరిగి నల్లగొండ జిల్లా కేంద్రంలోనీ నవ్య హాస్పిటల్ లో సర్జరీ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న జర్నలిస్ట్ కి మండలంలోని ప్రముఖ వ్యాపార వేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ బుధవారం వారిని పరామర్శించి, ఆరోగ్య బాగోగులు తెలుసుకొని, రూ.10000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో జెల్ల శ్రీనివాస్, ఎండీ మోహిన్, గోగు మధు, బైకాని నరేష్, గోగు సతీష్, కునూరు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల ఆంజనేయులు మరణం న్యాయవాద లోకానికి తీరని లోటు

**- ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి**

భువనగిరి జిల్లా ప్రతినిధి, జనవరి 31(తీన్మార్ న్యూస్): ఆకుల ఆంజనేయులు మరణం న్యాయవాద లోకానికి తీరని లోటు అని మామిడి వెంకట్ రెడ్డి ఐలు జిల్లా అధ్యక్షుడు కొనియాడారు. రామన్న పేట బార్ రూమ్ లో ఆకుల ఆంజనేయులు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ ఆకుల ఆంజనేయులు ఐలు సీనియర్ నాయకులు తమ వృత్తి తో పాటు



న్యాయవాదులకు ఎదురవుతున్న సమస్యల మీద చురుకుగా పనిచేస్తూ సమస్యల పరిష్కారం కోసం తనదైన శైలిలో భువనగిరి తో పాటు జిల్లా వ్యాప్తంగా పనిచేసి న్యాయవాదుల మనసులలో చెరగని ముద్ర వేశారని ఆయన కొనియాడారు జూనియర్ న్యాయవాదులకు తగిన సూచనలు ఇస్తూ వారి ఎదుగుదలకు తోడుపడ్డారని వారు అన్నారు.





ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఉయ్యాల హనుమంతు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఏళ్ల శ్రీశైలం, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, బర్ల డేవిడ్, యాదసు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

# పౌరులు వారి హక్కులను పొందాలి

**- బాలానగర్ మండల తాసిల్దార్ శ్రీనివాస్**

బాలానగర్: సమాజంలోని పౌరులందరూ వారి హక్కులను పొందాలని బాలానగర్ మండల తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. బాలానగర్ మండల పరిధిలోని రాజుకాలనీ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం పౌరహక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహిం చారు. ప్రతీ పౌరుడు వారి హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా నిమ్మజాతుల వారిని కించపరిస్తే చట్టరీత్యా శిక్షార్హులన్నారు. ప్రతీ నెలాఖ రులో ప్రతీ మండలంలో సివిల్స్ రైట్స్ డే కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, మతీన్, బాలానగర్ పోలీస్ ఏఎస్ఐ నర్సింహులు, ఆర్.ఐలు గాయత్రీ, శ్రీదేవి, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.




# ఘనంగా అభివృద్ధి ప్రధాతకి వీడ్కోలు

- వెల్లంకి సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఘనంగా సన్మానం
- సన్మానించిన పద్మశ్రీ కూరేళ్ల విఠల చార్యులు
- ఇలాంటి సర్పంచ్ ఎన్నడూ చూడలేదని ప్రశంసా
- రాజకీయాలకి అతీతంగా పరిపాలన
- పదవి విరమణ పొందడం బాధాకరం
- ఎన్నో అవార్డులు అందుకున్న గ్రామం
- జాతీయ స్థాయిలో ప్రశంస పొందిన గ్రామం వెల్లంకి




రామన్నపేట, జనవరి 31(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా లోని రామన్నపేట మండలం, వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మరియు గ్రామ పంచాయతీ పాలక వర్గం వీడ్కోలు సమావేశం ను ఘనంగా నిర్వహించారు. పంచాయితీ పాలక వర్గం సభ్యులు మాట్లాడుతూ ఇన్నేళ్ల కాలంలో ఇలాంటి సర్పంచ్ ను ఎక్కడ చూడలేదని కొనియాడుతూ, ప్రశంసించారు. ఏ వార్డులో చూసిన రాజకీయాలకి అతీతంగా పరిపాలన చేసి చూపించాడని అన్నారు. ఇలాంటి సర్పంచ్ పదవి విరమణ పొందడం బాధాకరం







అని అన్నారు. గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపించి, ఎంతో కృషి చేశారని అన్నారు. ఎన్నో రకాలుగా, రాజకీయంగా, ఆత్మీయులు గా ఉండి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు పొంది, ఊరి పేరు ఎక్కడికో తీసుకెళ్లారు అని కొనియాడారు. ప్రభుత్వ సొమ్ము కాకుండా సొంత నిధులతో సుమారు 80లక్షల రూపాయల పెట్టీ నూతన గ్రామ పంచాయితీ భవనం నిర్మాణం చేసి, రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయితీ గా పేరు తెచ్చిపెట్టారు అని అన్నారు. ఎన్నో రకాలుగా గ్రామానికి పేరు తెచ్చి పెట్టిన సర్పంచ్ పదవి విరమణ చేయడం బాధాకరం అని అన్నారు. అనంతరం సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ నేను గ్రామానికి చేసిన సేవా, నా పని విషయం లో రాజకీయంగా విమర్శించిన నా వీడ్కోలు సమావేశంలో నన్ను ప్రతిపక్ష పార్టీల నాయకులు, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు అందరూ ఇంతల ఆదరిస్తారని అనుకోలేదు. వీరి ఆదరణనే నా పనికి న్యాయం చేశాను అనీ అనుకుంటాను. ఈ గ్రామ ప్రజల ఆదరణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ పెద్దలు, ప్రజలు అడిగిన దాని మేరకు గ్రామానికి వచ్చే




ఆరు నెలల లోపు వైకుంఠ రథం ను అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.కురెళ్ల విఠలాచార్య, ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ రవ్వ అనసూయ, వార్డు సభ్యులు కన్నెబోయిన రాజలింగం, ఆవనగంటి నాగేష్, పోచబోయిన జయలక్ష్మి, జినుక శాంతి, నకీరేకంటి ఎల్లయ్య, మండల సరిత, బొమ్మకంటి సరిత, గంట కరుణాకర్ రెడ్డి,ఎడ్ల సంజీవ రెడ్డి, గంజి భార్గవి, కరకంటి నరేష్ కార్యదర్శి పొలగోని యాదయ్య, కో ఆప్షన్ సభ్యులు తలారి పద్మ, తూడి మురళి, దేషబోయిన రంగయ్య మరియు నాయకులు తాల్లపెల్లి సత్తి రెడ్డి, ఇడెం శ్రీనివాస్, పాశం రామ్ రెడ్డి, ఎడ్ల కృష్ణా రెడ్డి, కర్రె రమేష్,ఎడ్ల రామచంద్ర రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి, వరికుప్పల భాస్కర్, వివిధ ఆలయాల చైర్మన్లు, కుల సంఘాల అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ ప్రసాద్ సంస్మరణ సభ



**- హాజరైన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**

నేరేడుచర్ల, జనవరి 31(తీన్మార్ న్యూస్): హుజుర్నగర్ పట్టణ కేంద్రం నందు కౌండిన్య ఫంక్షన్ హాల్ నందు జరిగిన నందిగామ ప్రసాద్ సంస్మరణ సభకు హాజరైన బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం ప్రసాద్ కుమారుడు ప్రముఖ న్యూరాలజిస్ట్ నందిగామ ప్రతాప్ ను కలిసి సానుభూతినీ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ ఇంచార్జి రాపోలు నవీన్ కుమార్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొండా భీమయ్య గౌడ్, జిల్లా ఇంచార్జి రవి కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి అరుణ క్విన్, పెద్దపంగ ఉపేందర్, నియోజకవర్గ నాయకులు కొండమిది నర్సింహా రావు, జీలకర్ర రామస్వామి, వెంకటేశ్వర్లు, కృష్ణ వేణి, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీడ్కోలు సమావేశం



రాజాపేట, జనవరి 31(తీన్మార్ న్యూస్): మండలంలోని కొత్తజాల గ్రామపంచాయతీ పాలకవర్గం వీడ్కోలు సమావేశం బుధవారం సర్పంచ్ ఠాగూర్ ధర్మేందర్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులను మరియు కోఆప్షన్ సభ్యులను శాలువతో పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా ఠాగూర్ ధర్మేందర్ సింగ్ సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొని ఐదు సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్ తో పాటు పాలకవర్గం గ్రామ అభివృద్ధి కోసం కృషిచేసిన తీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుమలత లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ కోటగిరి పాండరి, వార్డు సభ్యులు కాయతి వందన, కోటగిరి సంతోష, కొత్త బాల్రెడ్డి, కాకాల్ల కవిత, చెప్పాలా మహంకాళి, మరియు కోఆప్షన్ మెంబర్స్ చెప్పాల రాజయ్య, కల్లూరి నరసింహారెడ్డి, మమ్మద్ షాహిదా మరియు పంచాయతీ కార్యదర్శి మమత, అంగన్వాడి టీచర్ ఇంద్ర, ఆశ వర్కర్ సరోజ, వివికే దాసరి భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ పార్క్ అందుబాటులోకి వచ్చేదెన్నడో..!



కోరుట్ల : కోరుట్ల పట్టణంలో గ్రీన్ పార్క్ నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి 2022లో రూ.6 లక్షల నిధులు మంజూరయ్యాయి.

దీని ఏర్పాటు కోసం పట్టణంలో అనువైన స్థలం కేటాయించాలని బల్దియా అధికారులు రెవెన్యూ అధికారులకు విన్నవించినా స్థలం కేటాయింపులో తీవ్ర జాప్యం చేశారు. గత ఏడాది కోరుట్ల శివారులోని సంగెంరోడ్‌లో సుమారు 2 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ముందుగా స్థలం చుట్టూ సుమారు 500ల కొబ్బరి మొక్కలను నాటించారు. తర్వాత స్థలం మధ్యలో గ్రీన్ పార్క్ ఏర్పాటు కోసం కంచె నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. నాలుగు వైపులా ఇనుప స్తంభాలను పాతి అందులోకి పశువులు ప్రవేశించకుండా ఇనుప కంచెను నిర్మించాలి. కాగా రెండు వైపులా నిర్మించి.. మరోరెండు వైపులా ఎలాంటి పనులు చేపట్టలేదు. పనులు మధ్యలోనే వదిలేసి నెలలు గడుస్తున్నా.. స్థలం చుట్టూ నాటిన వందల కొబ్బరి మొక్కల సంరక్షణకు బల్దియా అధికారులు సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో చాలావరకు పశువులు మేయగా..

మిగిలిన మొక్కలు ఎండిపోతున్నాయి. రకరకాల మొక్కలునాటి పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించా ల్సిన గ్రీన్ పార్క్ అందకుండా పోతోంది.

# మొదటి సారి ఎమ్మెల్యే సమక్షంలో సాఫీగా కౌన్సిల్ సమావేశం

**- 22 అంశాల ఎజెండాకు సభ్యుల ఆమోదం**
**- అహేలను వదిలేసి అభివృద్ధి చేయాలని సూచన**
**- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూర్, జనవరి 31(తీన్మార్ న్యూస్): తాండూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అంటేనే చర్చనీయాంశంలకు దారితీస్తుంది. గత నాలుగు ఏండ్లలలో వర్గ పోరుతో అట్టుడికే పోయేది. కాని ఈసారి అలాంటి పరిణాలు కనిపించలేదు. తొలిసారి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అంతా మ్యాజిక్ చేయడంతో సమావేశం సాఫీగా ముగిసింది. బుధవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావవేశానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిలర్లందరిని మాయ చేశారు. తన మాటలతో సభ్యులందరు అభివృద్ధిపై దృష్టిసారించేలా బోధచేశారు. గత నాలుగేళ్ల పదవి కాలంలో జరిగిన ఈగోలను పక్కన పెట్టి వచ్చే ఏడాది కాలమంతా అభివృద్ధిపైనే దృష్టిసారించాలన్నారు. ప్రజ సమస్యలను పరిష్కారానికి ప్రాధాన్యం



ఇవ్వాలన్నారు. గతంలో రాజకీయ వర్గాల కారణంగా పట్టణాభివృద్ధి జరగలేదన్నారు. పార్టీలను ఎన్నికల వరకు మాత్రమే చూసుకోవాలని, గెలిచిన తరువాత పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకుని తాండూరు పట్టణాన్ని ఆదర్శంగా నిలుపుకోవాల న్నారు. ఇకనుంచి అభివృద్ధిపై దృష్టిసారిస్తేనే మళ్లీ వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ పట్టం కడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది మన జిల్లా, మన నియోజకవర్గమే కాబట్టి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. పట్టణ అభివృద్ధికి సీఎం సహకారంతో పాటు తన వంతుగా తోడ్పాటు అందిస్తానని అన్నారు.

## పట్టణాభివద్ధే ధ్యేయం

**- చైర్ పర్సన్ స్వప్న పరిమళ్**

మరోవైపు సమావేశం అనంతరం చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ మీడియాతో మాట్లాడారు. మొత్తం 24 అంశాలతో కౌన్సిల్ ఎజెండాను ప్రవేశ పెట్టగా 2 అంశాలను తిరస్కరించడంతో మిగతా 22 అంశాలను ఆమోదించుకుని సమావేశాన్ని ప్రశాంతంగా జరుపుకున్నట్లు వివరించారు. తైజార్, స్లాటర్ హౌస్ వేలంతో పాటు అభివృద్ధి పనులకు శిలా ఫలకాల ఏర్పాటు అంశాలను వాయిదా వేయడం జరిగిందని చెప్పారు. ఇన్నాళ్లు వర్గపోరుతో సాగిన సమావేశాలు తొలసారి సాఫీగా జరిగిందని చెప్పుకొచ్చారు. పట్టణాభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. ఈ సంవత్సరం కాలం పార్టీలకతీతంగా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కొందరు కావాలనే ఎంజెడాను రద్దు చేయాలని ప్రయత్నించారని, వారి విమర్శనలను కొట్టిపారేశారు.

ఎమ్మెల్యే, అధికారులకు సన్మానం అంతకుముందు కౌన్సిల్



సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మున్సిపల్ అధికారులకు సన్మానించారు. మున్సిపల్ ఎక్అఫీషియో సభ్యులుగా పదవి బాధ్యతలు, తీసుకోవడం పట్ల ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, అధికారులు సన్మానించారు. అదేవిధంగా తాండూరు. మున్సిపల్ ఉత్తమ మేనేజర్ గా నరేందర్ రెడ్డి, ఉత్తమ డీఈగా ఖాజాలు అవార్డులు దక్కించుకోవడం పట్ల వారిని కూడా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ షఫీవుల్లా, వైస్ చైర్ పర్సన్ దీపా నర్సింలు, ఫ్లోర్ లీడర్లు శోభారాణి, సోమశేఖర్, మధుబాల, అంతారం లలిత, మాజీ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల రత్నమాల నర్సింలు, మాజీ వైస్ చైర్మన్లు సాజిద్ అలీ, ఆసిఫ్, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, అబ్దుల్ రజాక్, విజయాదేవి, బోయరవి, వెంకన్న గౌడ్, మమత, బోంబీనా, బాలప్ప, సాహు శ్రీలత, సంగీత ఠాకూర్, సింధూజ గౌడ్, రాము, ప్రవీణ్ గౌడ్, మంకాల రాఘవేందర్, సల్మా పాతిమా, కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ ఖవి, వెంకట్రామ్ నాయక్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ దర్గాపై నిజమైన హక్కు

## దారులమైన మాపై తీవ్ర వివక్ష

- వక్ఫ్ బోర్డు కాంట్రాక్టును నిలిపివేసేలా కోర్టు ఆర్డర్ ఇచ్చింది
- కోర్టు తీర్పును గౌరవించకుండ దర్గాలో మీకు పని లేదంటున్న వక్ఫ్ బోర్డు అధికారులు
- దర్గా ప్రతిష్టకు భంగం కలిగిస్తున్న వక్ఫ్ బోర్డు అధికారులు, ముజావర్లు
- విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేసిన దర్గా హక్కుదారులు



పాలకవీడు, జనవరి 31(తీన్మార్ న్యూస్): 400 సంవత్సరాలుగా జాన్ పహాడ్ దర్గాకు మా తాత ముత్తాతలు సాంప్రదాయ బద్దంగా ముతావలీలుగా వ్యవహరించారని 1989 లో వక్ఫ్ బోర్డు స్వాధీనం చేసుకున్న తర్వాత తమను దర్గాలోకి రానివ్వడం లేదని ఈ విషయమై తాము కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చినప్పటికి మాకు వక్ఫ్ బోర్డు అధికారులు ముతావళిలుగా హక్కులు కల్పించడం లేదని జాన్ పహాడ్ దర్గా హక్కుదారులు హైమద్ హుస్సేన్, గులాం రసూల్ లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం వక్ఫ్ బోర్డు అధికారులు, ముజావరులుగా చెప్పుకుంటున్న వారు దర్గా ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. దర్గాలో తాయత్తులో కట్టడం దట్టిల్లు కట్టడం, కందూరులు చేస్తే డబ్బులు వసూలు చేయడం చేస్తు భక్తులను నిలువునా దోచుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం పేకాట ఆడుతూ పట్టుబడి దర్గా ప్రతిష్టతకు భంగం కలిగించారని అన్నారు. కోర్టు తమన హక్కులు దారులుగా గుర్తించాలని తీర్పు ఇచ్చినప్పటికీ మాకు హక్కులు ఇవ్వకుండా కనీసం దర్గాలో సైదన్నను దర్శించుకునే అదృష్టం కూడా కల్పించడం లేదన్నారు. దర్గాలో మీతో పనిలేదని ఏదైనా ఉంటే కోర్టులో చూసుకోమని చెబితే తాము కోర్టుకు వెళ్ళామని కోర్టు కూడా మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. మాకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ వక్ఫ్ బోర్డు అధికారులు దర్గాకు రానివ్వడం లేదన్నారు. అలాగే ఇటీవల దర్గాలో నిర్వహించే వివిధ రకాల వసూళ్లకు టెండర్లు పిలవడం జరిగిందని తాము ఆ టెండర్ల పిలవడంపై కోర్టుకు వెళ్లామని కోర్టు టెండర్లను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అధికారులు టెండర్లు ఖరారు చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని మా పూర్వీకుల నుంచి దర్గాలో హక్కుదారులుగా ఉన్న మమ్మల్ని నిజమైన హక్కుదారులుగా గుర్తించాలని కోరారు. జాన్ పహాడ్ దర్గా వద్ద వక్ఫ్ బోర్డు కాంట్రాక్ట్ ను నిలిపివేయమని కోర్టును ఆశ్రయిస్తే నిలిపివేయమని స్టే ఆర్డర్ ఇచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో దర్గా హక్కుదారులు మహమ్మద్ హస్నన్, మహమ్మద్ హుస్సేన్, మహమ్మద్ సాలార్, తదితరులు ఉన్నారు.

# తైవాన్‌పై చైనా యుద్ధం ప్రకటిస్తే ..

## ఎన్ని కోట్ల నష్టమో తెలుసా?

తైవాన్ దేశం తమ భూభాగమేనని చైనా ఎప్పటినుంచో వాదిస్తోంది. తైవాన్‌ను తన గుప్పిట్లోకి తెచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఈ క్రమంలోనే తన విధానాలకు విరుద్ధంగా వ్యవహరించిన ప్రతిసారి తైవాన్ గగనతంపై మీదకు యుద్ధ విమానాలు, నౌకలను పంపి డ్రాగన్ దేశం కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. ఒకవేళ చైనా తైవాన్ మీద దాడి చేస్తే మాత్రం భారీ యుద్ధానికి దారి తీసే అవకాశాలు లేకపోలేదు. అంతకంతకూ పెరుగుతున్న చైనా ఆర్థిక, సైనిక శక్తి.. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం చేస్తున్న తైవాన్ పోరాటం, అమెరికా, బీజింగ్ మధ్య విభేదాలు రోజురోజుకీ ప్రమాదకరంగా మారనున్నాయి. తాజాగా చైనా ఇప్పటికిప్పుడు తైవాన్‌పై యుద్ధం ప్రకటిస్తే ఆర్థిక వ్యవస్థపై ఎంత ప్రభావం చూపుతుందో బ్లూంబెర్గ్ ఎకనామిక్స్ వెల్లడించింది. తైవాన్‌పై చైనా దండయాత్ర చేస్తేలక్షల కోట్ల నష్టం తప్పదని వెల్లడించింది. సుమారు రూ. 830 లక్షల కోట్ల(పది ట్రిలియన్ డాలర్ల) మేర నష్టం వాటిల్లనున్నట్లు అంచనా వేసింది. ఇది ప్రపంచ జీడీపీలో 10 శాతం అని తెలిపింది. తైవాన్‌ను చైనా ఆక్రమించేందుకు సిద్ధమైతే... కొవిడ్, సంక్షోభం, ఉక్రెయిన్-రష్యా యుద్ధం, ప్రపంచ



ఆర్థిక సంక్షోభాలను మించిన సంక్షోభం తలెత్తుతుందని పేర్కొంది. తైవాన్‌ను తమ దేశంలో విలీనం చేసి తీరుతామని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇటీవల వ్యాఖ్యానించిన విషయ తెలిసిందే. తైవాన్ తన మాతృభూమితో కలవక తప్పదని.. చైనాతో విలీనం కావడం అనివార్యమని చెప్పారు. కాగా జనవరి 13న తైవాన్‌లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో జిన్‌పింగ్ వ్యాఖ్యలు, తైవాన్‌ను చైనా ఆక్రమణ వార్తలు చర్చనీయాంశంగా మారియి

# మళ్లీ ఎన్నికైతే నియంతనవుతా : డోనాల్డ్ ట్రంప్




న్యూఢిల్లీ: అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ మళ్లీ దేశాధ్యక్షుడిగా ఎన్నికైతే నియంత తరహాలో పాలించనున్నట్లు చెప్పారు. రెండు లక్ష్యాల కోసం తాను నియంతగా మారనున్నట్లు ఆయన వెల్లడించారు. తనపై అక్రమ కేసులు బనాయించి విచారణ చేపడితే అప్పుడు అమెరికా స్తంభించిపోతుంద న్నారు. తనను నియంతగా చిత్రీకరిస్తూ.. విపక్షాలు ఓట్లు రాబట్టుకోవాలని చూస్తున్నాయని ట్రంప్ అన్నారు. తానేమీ యుద్ధాలు చేయలేదని, విదేశాల్లో ఉన్న దళాలను వెనక్కి రప్పించానని, కానీ అధ్యక్షుడు జో బైడెన్ మాత్రం యుద్ధ కాంక్షనే రాజకీయ ఎత్తుగడగా వాడుకుంటున్నారని ట్రంప్ ఆరోపించారు. ఈ ఏడాది కూడా దేశాధ్యక్ష ఎన్నికల్లో పోటీ పడేందుకు రిపబ్లికన్ నేత ట్రంప్ ఆసక్తిగా ఉన్న విషయం తెలిసిందే. అయితే క్యాపిటల్ హిల్ అటాక్ కేసులో ఆయన్ను దోషిగా తేల్చి దేశాధ్యక్ష పదవికి దూరంగా చేయాలని డెమోక్రాట్లు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ట్రంప్‌కు రెండో సారి అధికారం ఇస్తే అమెరికా ప్రజాస్వామ్యం నాశనం అవుతుందని ఇటీవల బైడెన్ పేర్కొన్నారు. అమెరికా-మెక్సికో బోర్డర్ మధ్య అక్రమ చొరబాట్లను నిలిపివేయడం, ఆ తర్వాత ఎనర్జీ ప్రాజెక్టులకు ఊతం ఇవ్వడమే తన లక్ష్యమని, ఆ రెండు లక్ష్యాల కోసం నియంతలా మారుతానని, ఆ రెండు పనులు పూర్తి తాను అధ్యక్ష రేసు నుంచి తప్పుకోనున్నట్లు చెప్పారు.

# పద్మశ్రీ పురస్కారంకు ఎన్నికైన కూరెళ్ళ కు బిఎస్పి సన్మానం

- కూరెళ్ల విఠలాచార్య గొప్ప మనిషి
- బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

రామన్నపేట, జనవరి 31(తీన్మార్ న్యూస్): భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాహిత్య విషిష్ఠ సేవలను గుర్తించి డా. కూరెళ్ళ విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్భంగా వెల్లంకి గ్రామంలో తన స్వగృహంలో బిఎస్పి ఆద్వర్యంలో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ తనకు మిగిలిన ఏకైక ఆస్తి ఇంటిని గ్రంథాలయంగా మార్చిన గొప్ప మనిషి కవి డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అని అన్నారు. కూరెళ్ల అందరివాడని, ఆయన సేవలు మనందరికీ అవసరమని అన్నారు. పెన్షన్ డబ్బులతో మహా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి లక్షల పుస్తకాలు సేకరించిన మహెూన్నత వ్యక్తి విఠలాచార్య అని కొనియాడారు. చిన్నతనం నుంచే అనేక కష్టాలను చూసిన వ్యక్తి ఏడేళ్ల ప్రాయంలోనే రచనలు చేయడం ఆయనకున్న పట్టుదలకు నిదర్శనమన్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక సాహితీ, విద్యాసంస్థల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. ఆయన సహకారంతో అనేక మంది విద్యార్థులు పైకెదిగి ప్రస్తుతం వివిధ హెూదాల్లో ఉన్నారని తెలిపారు. తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది జీవితాన్నే సాహిత్యానికి అంకితమిచ్చిన



డా. కూరేళ్ళ విఠలాచార్య ఈ ప్రాంత వాసులు కావడం చాలా గర్వకారణంగా ఉందన్నారు. దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ లభించడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి సంతోష్, చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్, కేతేపల్లి మండల అధ్యక్షులు ఎడ్ల విజయ్, రామన్నపేట మండల ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, మండల మహిళా కన్వీనర్ బందెల అనిత, కొంగరి రాజాలింగం, మేడి నవీన్, కూరెళ్ల వ్యక్తిగత సహాయకులు తాటిపాముల స్వామి, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా తొలగని కరోనా ముప్పు.. డిసెంబర్‌లో 10 వేల మంది మృతి: డబ్ల్యూహెచ్‌వో చీఫ్ టెడ్రోస్

న్యూయార్క్: ప్రపంచానికి కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదని, ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు సిద్ధంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రెయెస్ అన్నారు. ప్రపంచ దేశాల్లో పాక్షికంగా ప్రబలుతున్న కొవిడ్ పెద్ద ముప్పుగా మారిందని చెప్పారు. ఒక్క డిసెంబరు నెలలోనే కరోనా మహమ్మారి వల్ల 10 వేలమందికిపైగా మరణించారని తెలిపారు. క్రిస్మస్ (%జష్త్రతీఅర్మిం%) సెలవుల కాలంలో కొవిడ్ జేఎన్. 1 వేరియంట్ అధికంగా వ్యాప్తి చెందిందని వెల్లడించారు. దీని ప్రభావం అమెరికా, యూరప్ దేశాల్లో అధికంగా ఉందన్నారు. ఈ వైరస్ వల్ల గతేడాది నవంబర్ నెలలో దవాఖానల్లోని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేరిన వారి సంఖ్య 42 నుంచి 62 శాతానికి పెరిగిందని ఆందోళన వ్యక్తంచేశారు. కొవిడ్ వైరస్ పట్ల అన్ని దేశాలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కరోనా పరీక్షలు, చికిత్సలు, వ్యాక్సిన్లకు ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వాలను కోరారు. వైరస్‌పై నిఘా వేసి సీక్వెన్సింగ్ నిర్వహించాలన్నారు. మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో ప్రజలు



టీకాలు వేయించుకోవాలని, పరీక్షలు చేయించుకోవడంతోపాటు ముందుజాగ్రత్తగా మాస్కులు ధరించాలన్నారు. 2019లో కరోనా వైరస్‌ను చైనాలోని వుహాన్‌లో గుర్తించిన విషయం తెలిందే. రెండేండ్లు ప్రపంచాన్ని వణికించిన మహమ్మారి.. క్రమంగా వ్యాప్తి తగ్గిపోయింది. దీంతో 2023, మే నెలలో కొవిడ్-19 అంతర్జాతీయ ప్రజారోగ్య అత్యవసర పరిస్థితి ముగిసినట్లు డబ్ల్యూహెచ్‌వో ప్రకటించింది.

# ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వలిగొండ, జనవరి 31(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ గత కొద్ది రోజుల క్రితం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూతబడిన పాఠశాలలన్నిటిని పునః ప్రారంభిస్తామని ప్రకటించడం పట్ల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ పక్షాన హర్షం వ్యక్తం చేశారు. సాధ్యమైనంత త్వరగా ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయలు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు



సంబంధించిన జీవో నెంబర్ 342 ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గందమల్ల స్వామి రాజ్ జిల్లా నాయకులు గందమల్ల జనార్దన్ చాట్ల సుధాకర్, లీలావతి పాఠశాల ఉపాధ్యాయులు అరుంధతి వెంకటేశ్వర్లు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆ దేశాల పాస్ పోర్టు మోస్ట్ పవర్ ఫుల్




ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ దేశాలు ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పాస్ పోర్టు కలిగి ఉన్నట్టు హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ తెలిపింది. ఆయా దేశాల నుంచి 194దేశాలకు వెళ్లేందుకు ఫ్రీ వీసా సౌకర్యం ఉంది. గత ఐదేళ్లుగా జపాన్, సింగపూర్‌లు మొదటి స్థానంలో ఉన్నాయి. ఫిన్లాండ్, స్వీడన్‌లు రెండో స్థానంలో ఉండగా..ఆస్ట్రియా, డెన్మార్క్, ఐర్లాండ్, నెదర్లాండ్స్ మూడో ప్లేసులో నిలిచాయి. ఈ జాబితాలో భారత్ 80వ స్థానంలో నిలిచింది. ఇండియా నుంచి ఇండోనేషియా, మలేషియా, థాయ్‌లాండ్ సహా 62 దేశాలకు వెళ్లేందుకు ఫ్రీ వీసా వెసులుబాటు ఉంది. మన పొరుగుదేశం పాకిస్థాన్ 101వ దేశంలో ఉంది. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ డేటా ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ఈ ర్యాంకులను ప్రకటించింది. ఇక, ఈ లిస్టులో అఫ్ఘనిస్థాన్ అట్టడుగున ఉంది. ఇక్కడి నుంచి కేవలం 28దేశాలకు వెళ్లేందుకు మాత్రమే అనుమతి ఉంది.'వీసా లేకుండా గమ్య స్థానాలకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య 2006లో 58 ఉంటే.. ప్రస్తుతం(2024లో) 111కి చేరుకుంది. అగ్రస్థానంలో ఉన్న దేశాలు ఇప్పుడు 166కు పైగా ప్రయాణించగలుగుతున్నాయి' అని హెన్లీ అండ్ పార్ట్‌నర్స్ చైర్మన్ క్రిస్టియన్ హెచ్ కెలిన్ తెలిపారు.

# భూసేకరణ త్వరగా పూర్తి చేయండి: కలెక్టర్




ఖమ్మం :జిల్లాలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ గౌతమ్ అన్నారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో సీతారామ ప్రాజెక్టు, బుగ్గవాగు ప్రాజెక్టు, ఎస్సారెస్పీ కాలువలకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పాలేరు లింక్ కెనాల్‌కు 1,570 ఎకరాలు భూమి సేకరించి అవార్డ్ పాస్ చేసినట్లు తెలిపారు. ఎస్సారెస్పీ కాలువలకు ప్యాకేజీలు, 53, 54 కింద ఇంకా 34.20 ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. సత్తుపల్లి ట్రంక్ కాలువకు 325.30 ఎకరాలు సేకరించి అవార్డ్ పాస్ చేశామని తెలిపారు. మున్నేరు నదికి రక్షణ గోడ నిర్మాణానికి భూసేకరణ ఎంత చేయాలో నివేదిక ఇవ్వాలని చెప్పారు. రైతులకు పరిహారం చెల్లించి పనులు ప్రారంభించాలన్నారు. అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇరిగేషన్ సీఈ విద్యాసాగర్, ఎస్ఈ ఆనంద్‌కుమార్, ఆర్డీఓలు గణేశ్, అశోక్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. నాగపూర్-అమరావతి జాతీయ రహదారి నిర్మాణానికి భూములు ఇవ్వబోమని రఘునాథపాలెం మండల రైతులు తేల్చిచెప్పారు. భూములు కోల్పోతున్న రైతులకు సమాచారం ఇవ్వకుండా త్రీడీ అవార్డు కోసం సమావేశం ఎలా నిర్వహిస్తారని అధికారులను నిలదీశారు. రఘునాథపాలెం తహసీల్ కార్యాలయంలో మండలంలో భూములు కోల్పోతున్న రైతులతో అధికారులు సమావేశమయ్యారు. రైతు సంఘాల నాయకులు తహసీల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. తమకు సమాచారం ఇవ్వకుండా సమావేశం ఎలా నిర్వహిస్తారని తహసీల్దారు విల్సన్‌ను నిలదీశారు. పేపరు ప్రకటన ఇచ్చామని, తహసీల్దారు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, సీపీఎం మండల కార్యదర్శి ఎస్. నవీన్‌రెడ్డి, ప్రజాపంథా మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, భూనిర్వాసిత ఐకాస నాయకులు మందడపు రవీందర్, నాదెండ్ల శ్రీధర్, నల్లమోతు శ్రీను, ఎండపల్లి జగన్మోహన్, కిశోర్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## మనీలాండరింగ్ కేసులో

# ఫరూక్ అబ్దుల్లాకు ఈడీ సమన్లు

దిల్లీ: నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తాజాగా సమన్లు జారీ చేసింది. జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ కు సంబంధించి నిధుల దుర్వినియోగం కేసులో విచారించేందుకు ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది. శ్రీనగర్‌లోని తమ కార్యాలయానిక రావాల్సిందిగా ఆయనకు సమాచారం ఇచ్చింది. ఇదే కేసులో గతంలోనూ ఫరూక్ అబ్దుల్లాను ఈడీ ప్రశ్నించింది. భూ కుంభకోణంలో ఇటీవలే ఝార్కండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు, మద్యం కుంభకోణం కేసులో దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. 2004 నుంచి 2009 వరకు జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్(%జీఖజూ%)కు సంబంధించిన నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణలు రావడంతో సీబీఐ రంగంలోకి దిగింది. కేసు నమోదు చేసి విచారణ చేపట్టి ఛార్జిషీట్ దాఖలు చేసింది. మనీలాండరింగ్ అంశం కావడంతో సీబీఐ ఛార్జిషీట్ ఆధారంగా ఈడీ సైతం విచారణ చేపట్టింది. క్రికెట్ అసోసియేషన్‌లోని కొందరు ఆఫీస్ బేరర్‌లతో పాటు ఇతరుల బ్యాంకు ఖాతాల్లోకి నిధులు మళ్లినట్లు ఈడీ గుర్తించింది. జేకేసీఏ బ్యాంకు ఖాతాల్లోంచి నగదు విత్‌డ్రా అయినట్లు



ఈడీ విచారణలో తేలింది. దీంతో 2022లో ఫరూక్‌పై దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. శ్రీనగర్ లోక్‌సభ నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న 86 ఏళ్ల ఫరూక్ అబ్దుల్లా ఆ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు 2001 నుంచి 2012 వరకు అధ్యక్షుడిగా ఉన్నారు. ఆ సమయంలో తన అధికారాలను దుర్వినియోగం చేశారని ఆరోపణలు వచ్చాయి. బీసీసీఐ స్పాన్సర్‌గా ఉన్న ఈ అసోసియేషన్‌లో నిధులు పక్కదారి పట్టేలా నియమకాలు జరిగాయని ఈడీ పేర్కొంది.

# కూలీలకు అదనపు 'ఉపాధి'

అనంతపురం: కరువు పరిస్థితుల నేపథ్యంలో కూలీలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఆయా ప్రాంతాల్లో పనిదినాలు పెంచాలని సర్కారు నిర్ణయించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్‌కార్డు కలిగిన కూలీకి ఏడాదిలో వంద రోజులు పని చూపుతారు. ఈ ఏడాది సగటు కన్నా తక్కువ వర్షపాతం నమోదైన కారణంగా వ్యవసాయ కూలీలు, ఇతర కూలీలు ఇబ్బంది పడకుండా అదనంగా 50 పనిదినాలు పెంచాలని సర్కారు భావించింది. ఈ మేరకు జిల్లా రెవెన్యూ, పంచాయతీరాజ్ విభాగాలకు ఆదేశాలు జారీ చేసింది. ఏ డాదిలో 100 పనిదినాలను 150 రోజులకు పెంచింది. రాయలసీమలో ఎక్కువ కరువు మండలాలను అనంతపురం జిల్లాలోనే ప్రకటించారు. అనంతపురం జిల్లాలో 28, శ్రీసత్యసాయి జిల్లాలో 21 మండలాలు కరువు జాబితాలో ఉన్నారు. అంతేకాదు ఉపాధి హామీ పని కోసం ఎక్కువ కుటుంబాలు నమోదైంది కూడా అనంతపురం జిల్లాలోనే. 2.73 లక్షల కుటుంబాలు ఇప్పటికే నమోదు చేసుకున్నాయి. ఇప్పటివరకూ సుమారు 63 శాతం పనిదినాలు దక్కాయి. శ్రీసత్యసాయి జిల్లాలో 91వేల పనిదినాలు కల్పించారు. రాయలసీమలో ఏ ఈడాది చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 102 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించారు. ఈ ఆరు జిల్లాల్లో కలిపి ఇప్పటి వరకు 10 లక్షల కుటుంబాలు ఉపాధి కోసం నమోదు చేసుకోగా అందులో 6 లక్షలకు పైగా కుటుంబాలకు ఉపాధి లభించింది. మిగతా కుటుంబాలకు కూడా పనిదినాలు కల్పించాలని తాజాగా నిర్ణయించారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఈ పనిదినాలు కల్పిస్తారు.



కరువు మండలాల్లో ఉపాధి హామీ పనులపై విస్తృత ప్రచారం కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. పీఓలు, ఎంపీడీఓలు ఉపాధి పనికి ముందురోజు గ్రామాల్లో దండోరా వేయాలని, ఇలా ప్రతి వారమూ ముందురోజు ఆయా గ్రామాల్లో దండోరా వేసి చెప్పాల్సి ఉంది. ప్రతి వారమూ ఉపాధి హామీపై పంచాయతీ సెక్రటరీలు సమీక్ష నిర్వహించి ఆయా కుటుంబాలకు లేదా సభ్యులకు ఉపాధి లభించిందా లేదా, డబ్బు చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా వంటివి చూడాలి. కరువు మండలాల పరిధిలో ఉన్న గ్రామాల్లో 50 అదనపు పని దినాలు కల్పించేందుకు పక్కాగా కార్యాచరణ రూపొందించాం. ఇప్పటికే ఆయా మండలాల అధికారులకు ఆదేశాలు జారీచేశాం. వంద రోజులు పనిదినాలు కాకుండా అదనంగా మరో 50 రోజులు పని కల్పించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నాం

# పంట నష్టం.. రహదారులు ధ్వంసం

పలమనేరు: కుప్పం, పలమనేరు, పుంగనూరు నియోజకవర్గాల్లో రైతులు ఇబ్బందులు పడ్డారు. ఒకవైపు చేతికొచ్చిన పంట నేలరాలి అన్నదాతలకు కన్నీళ్లు తెప్పించగా.. ఎడతెరిపి వర్షాలకు రహదారులు మరింత అధ్వానంగా తయారయ్యాయి. కనీసం రాకపోకలు సాగించేందుకు అనువుగా లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో పాటు మూడు రోజులుగా చలిగాలులకు జనజీవనం స్తంభించింది. పిల్లలు, వృద్ధులు ఇళ్లకే పరిమితయ్యారు. చిత్తడిగా మారిన రోడ్డు బైరెడ్డిపల్లె మండలం బురిశెట్టిపల్లె–బేలుపల్లె గ్రామాలకు వెళ్లే మార్గం. బురిశెట్టిపల్లె, చిక్కనపల్లె, కంచనపల్లె ప్రజలు పంచాయతీ కేంద్రమైన బేలుపల్లెకు చేరుకోవాలంటే బురద రోడ్డుపై రాకపోకలు సాగించాలి. వానొస్తే రోడ్డంతా బురదమయమే. పాదచారులు అడుగు తీసి అడుగేయాలంటే అవస్థలే. బురద గుంతలను తలపిస్తున్న రోడ్డు పెద్దపంజాణి మండలం చిన్నముద్దేపల్లె గ్రామానికి వెళ్లే మార్గం. చిన్నముద్దేపల్లె, పెద్దముద్దేపల్లె, వడ్డూరుముద్దేపల్లె, కొత్తముద్దేపల్లె, సూలేరు గుట్ట గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే ఈ రోడ్డుపైనే రాకపోకలు సాగించాలి. మరో మార్గంలో వెళ్లాలంటే 10 కి.మీ దూరం అదనంగా ప్రయాణం చేయాలి. 5 గ్రామాల ప్రజలు బురద రోడ్డుపై నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. పాల ఆటోలు, రైతులు పంట ఉత్పత్తులను మార్కెట్‌కు చేరవేయడానికి సరైన రోడ్డు వసతి లేక ప్రమాదాలకు గురవుతున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే అధ్వాన స్థితికి చేరుకున్న గ్రామీణ రహదారులు తాజా తుపాను వల్ల మరింత దుస్థితికి చేరువవుతున్నాయి. గడచిన ఐదేళ్లుగా కనీస మరమ్మతులకు నోచుకోలేని బీటీ రోడ్లు గుంతలమయం కావడంతో ప్రజలకు ఇబ్బందులు ఎదువుతున్నాయి. శాంతిపురం మండలంలోని కేజీఎఫ్ అంతర్రాష్ట్ర మార్గంలో గొల్లపల్లె క్రాసు, బెండనకుప్పం, చెంగుబళ్ల, 121- పెద్దూరు వద్ద



విపరీతమైన గుంతలు ఏర్పడ్డాయి. కుప్పం- పలమనేరు జాతీయ రహదారిలో కూతేగానిపల్లె క్రాసు నుంచి సొన్నేగానిపల్లె, కేపీమిట్ట, సంతూరు, దండికుప్పం బీటీ రోడ్డులో వర్షాలకు మరింత అధ్వానంగా మారింది. జాతీయ రహదారిలో గుండిశెట్టిపల్లె నుంచి ఎంకేపురం మట్టి రోడ్డు బురదమయంగా మారింది. బడుగుమాకులపల్లె నుంచి పొన్నేపల్లె, ఎంకేపురం మీదుగా చిన్నగాండ్లపల్లె బీటీ రోడ్డు గుంతలమయమైంది. రామకుప్పం నుంచి అన్నవరం, ననియాల రహదారుల్లో పలు చోట్ల విపరీతమైన గుంతలు ఏర్పడ్డాయి. వాహనదారులకు కష్టాలు తప్పడంలేదు. మండల కేంద్రంలోని వైఎస్‌ఆర్ కూడల్లి దెబ్బతింది. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రహదారిలో రెండు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. గుడుపల్లె రైల్వేస్టేషన్ నుంచి కుప్పిగానిపల్లె, గుడుపల్లె- అగరం- ద్రవిడ వర్శిటీ రోడ్లు దెబ్బతిన్నాయి. మండల కేంద్రం నుంచి గుడివంక బీటీ రహదారి దుస్థితికి చేరుకొంది. కంచిబందార్లపల్లె, గోవిందపల్లె, పీబీవాడ, యామగానిపల్లె గ్రామీణ రోడ్లపై అవస్థలు తప్పడం లేదు.

# సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కట్టండి



కుప్పం: ప్రజా సంక్షేమానికి పాధాన్యత ఇస్తూ, ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకై క ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఎంపీ రెడ్డెప్ప, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్ అన్నారు. కుప్పం మున్సిపాలిటీ, కుప్పం రూరల్ పరిధిలో నిర్వహించిన కొత్త పింఛన్లతో పాటు రూ.3 వేలకు పెంచిన పింఛన్ సొమ్మును లబ్ధి దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పకూడదనే సిద్ధాంతానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి కట్టుబడి ఉంటారన్నారు. ఇచ్చిన హామీ మేరకు పింఛన్ సొమ్ము రూ.3 వేలకు పెంచి ఇవ్వడం కూడా దేశ చరిత్రలో ఇదే ప్రథమం అన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ వలంటీర్లు తలుపు తట్టి పింఛన్లు అందిస్తున్నట్లు చెప్పారు. పాలనా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. ఇలాంటి నాయకుణ్ణి మళ్లీ సీఎంగా చేసుకుంటే మరిన్ని సంక్షేమ పథకాలు మన దరి చేరుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్, ఎంపీపీ అశ్విని, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, రెస్కో చైర్మన్ సెంథిల్ కుమార్, వన్నెకుల క్షత్రియ చైర్మన్ వనిత, మండల కన్వీనర్ మురుగేష్, మున్సిపల్ వైస్ చైర్మన్లు మునుస్వామి, హఫీజ్, సివిల్ సప్లయ్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు. అప్పలాయగుంటలో వెలసిన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి తిరుచ్చిపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. శ్రీవారి గ్రామోత్సవంలో భాగంగా వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం ఉభయ నాంచారుల సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి ని పట్టు పీతాంబరాలు, విశేష స్వర్ణాభరణాలు, సుగంధ పరిమళ భరిత పుష్పమాలికలతో కీర్తనల నడుమ శ్రీవారి ఊంజల్‌సేవ కనుల పండువగా జరిగింది. అనంతరం సర్వాలంకార భూషితుడైన శ్రీవారు ఉభయ దేవేరీలతో కలిసి తిరుచ్చి వాహనంపై కొలువుదీరి, మేళతాలాలు, మంగళ వాయిద్యాల నడుమ మాడవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు.

# తుపాను అలజడితో..యువగళానికి విరామం



కాకినాడ: కొత్తపల్లి: యువగళం పాదయాత్రకు మూడు రోజులపాటు తాత్కాలిక విరామం ప్రకటించారు. మిగ్‌జాం తుపాను నేపథ్యంలో కాకినాడ తీరంలో భారీ వర్షాలు, ఈదురు గాలుల ప్రభావంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. చంద్రబాబు అరెస్టు తర్వాత సెప్టెంబరు 9న బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొదలాడలో ఆగిన పాదయాత్ర.. నవంబరు 27న పునఃప్రారంభమైన విషయం తెలిసిందే. వేలాది మంది అభిమానుల నడుమ సాగుతున్న పాదయాత్రను ప్రతికూల వాతావరణంతో తాత్కాలికంగా ఆపాల్సి వచ్చింది.ప్రస్తుతం ఆగిన ఉప్పాడ కొత్తపల్లి మండలం శీలంవారిపాకల నుంచే ఈనెల 7న యాత్ర మళ్లీ మొదలుకానుంది. లోకేశ్ బస చేసిన శిబిరం సముద్ర తీరానికి అర కి.మీ దూరంలోనే ఉంది. వర్షం, ఈదురుగాలులతో వాతావరణం మారడం.. తీరంలో అప్రమత్తంగా ఉండాలని తుపాను హెచ్చరికలు జారీకావడంతో సిబ్బందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కొత్తపల్లిలోని సురక్ష ప్యాలెస్ కల్యాణ మండపంలో బస ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటలకు లోకేశ్ రోడ్డు మార్గంలో తొండంగి- అన్నవరం మీదుగా విజయవాడ వెళ్లారు. శిబిరం వద్ద పరిస్థితిని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ పరిశీలించారు. కాకినాడ జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్ తాజా పరిస్థితి పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. నిత్యం పాదయాత్రకు జిల్లాలు, తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి అభిమానులు పెద్ద ఎత్తున తరలివస్తుండడంతో తాత్కాలిక వాయిదా సమాచారాన్ని తెదేపా శ్రేణులకు చేరవేశారు.

# అధికారుల తీరుపై మహిళా రైతు వాగ్వాదం

గాండ్లపెంట: గాండ్లపెంట తహసీల్దారు కార్యాలయంలో అధికారుల తీరుపై మహిళా రైతు శోభారాణి వాగ్వాదానికి దిగారు. తనకు వేపరాల గ్రామంలో ఉన్న పొలానికి దారి చూపాలని పలుమార్లు తహసీల్దారు హమీద్ బాషాకు విన్నవించినా పరిష్కారం కాలేదు. ఆ విషయంపై గత నెల 29న తహసీల్దారుతో ఆమె వాగ్వాదానికి దిగారు. తహసీల్దారు చెప్పిన మేరకు బాధితురాలు చలానా కట్టారు. సోమవారం తహసీల్దారు కార్యాలయానికి వచ్చిన ఆమెకు సరైన సమాధానం చెప్పలేదు. నోటీసులు తయారు చేయడం మరలా మార్చడం చేశారు. చివరకు వీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి తయారు చేసిన నోటీసులు ఆమెకు అందజేశారు.దీనిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేసి తహసీల్దారు, వీఆర్వోతో వాగ్వాదానికి దిగారు.అక్కడే ఉన్న ఆర్ఐ మున్వర్‌బాషా వీఆర్వోతో నోటీసు ఇచ్చి పంపించేయ్, లేదంటే కోర్టుకు వెళ్లమని అన్నారు. దీంతో ఆర్ఐతో బాధితురాలు వాగ్వాదానికి దిగారు. ఒకరినొకరు పరుష పదజాలాలతో దూషించుకున్నారు. అక్కడే ఉన్న పోలీసులు సర్ధిచెప్పినా ఆమె



వినకుండా ఆర్ఐ క్షమాపణ చెప్పాలంటూ తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. తనకు న్యాయం చేయాలని లేదంటే ఇక్కడి నుంచి వెళ్లనంటూ భీష్మించారు. అనంతరం పెద్దమనుషులు, పోలీసులు నచ్చచెప్పడంతో సమస్య సద్దుమణిగింది.

# పేదలకు అండగా జగనన్న



మధురపూడి (కోరుకొండ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అండగా నిలిస్తే, టీడీపీ అధినేత చంద్రబాబు దోపిడీ వర్గాలకు దాసోహం అయ్యారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. కోరుకొండ మండలం బూరుగుపూడిలో సామాజిక సాధికార యాత్ర సందర్భంగా తొలుత దోసకాయలపల్లి బీసీ సామాజిక భవనంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. కులం, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేదోడుగా నిలుస్తూ వారి సంక్షేమానికి బాటలు వేస్తున్నారని తెలిపారు. పేదల చదువుకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలా ప్రగతి బాట పట్టించారని వివరించారు. సర్కారు బడుల్లో ఆంగ్ల భాష బోధన ద్వారా 26 లక్షల మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఏర్పడుతోందన్నారు. సంక్షేమ పథకాలకు చంద్రబాబు అండ్ కో మోకాలడ్డుతుందని దుయ్యబట్టారు. అమరావతిలో 47 వేలాది మందికి ఇళ్ల పట్టాలిస్తే కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చిన దుర్బుద్ధి చంద్రబాబుది కాగా, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదని కొనియాడారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి హామీలన్నీ అమలు చేసిన ఏకై కముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ నిలుస్తారన్నారు. 24 కోట్ల జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో 20 లక్షల మందికి మాత్రమే ఇళ్ల స్థలాలిస్తే, 5 కోట్ల జనాభా ఉన్న ఏపీలో కేవలం నాలుగున్నరేళ్లలో 30.60 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలను అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. హోం శాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, కవురు శ్రీనివాస్, సినీ నటుడు అలీ, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడు నిలిచి.. విద్యార్థుల అవస్థలు పెరిగి

పలమనేరు: పలమనేరు, :జిల్లాలో నాడు- నేడు పనులు సాగుతున్న తీరుకు పై ఉదాహరణ ఈ ఒకటి చాలు. రూ. కోట్లు వెచ్చించి పనులు చేపట్టినా.. పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన దాఖలాలు లేవు. అన్ని చోట్ల నత్తనడకన నడుస్తూ విద్యార్థులకు చుక్కలు చూపుతున్నాయి. రెండు విడతల్లో చేపట్టిన పనులదీ ఇదే దుస్థితి. పాఠశాల విద్యా కమిటీలు, ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో పనులు చేయాలనే నిబంధన.. జాప్యానికి శాపంగా మారినట్లు సంబంధిత అధికారులే అంగీకరిస్తున్నారు. వారికి అనుభవం లేకపోవడంతో నెమ్మదిగా చేస్తున్నారని.. దీన్ని గుత్తేదారులు అనుకూలంగా మార్చుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా రెండు విడతల్లో 633 అదనపు తరగతి గదులు, 794 మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. దీని కోసం ప్రభుత్వం రూ.449



కోట్లు మంజూరు చేయగా.. ఇప్పటి వరకు రూ.200 కోట్ల మేర బిల్లులు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందుకు సంబంధించిన పనులన్నీ వివిధ దశల్లోనే ఉన్నాయి. కేవలం 20 శాతమే పూర్తి చేశారు. మరో రూ.4 కోట్ల సామగ్రి పంపిణీకి సిద్ధంగా ఉంది. కరోనా జాప్యం తర్వాత పనుల్లో వేగం పెంచుతామని అధికారులు చెప్పిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. అదనపు తరగతి పనుల కోసం ప్రభుత్వం అందిస్తున్న తలుపులు, కిటికీల కొలతలు, క్షేత్రస్థాయిలో పరిస్థితి, వచ్చిన సామగ్రి కొలతలు తేడాలుండటంతో మరింత జాప్యం జరుగుతున్నట్లు పలుచోట్ల నుంచి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందాయి.

ఈ చిత్రంలో చెట్ల కింద తరగతులు నిర్వహిస్తున్న చోటు పలమనేరు పట్టణంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలోనిది. ఇక్కడ వెయ్యి మంది బాలికలు విద్యనభ్యసి స్తున్నారు. గతంలో నిర్మించిన 11 గదులు వారికి ఏమాత్రం సరిపోలేదు. దీంతో చాలా వరకు పిల్లలు చెట్లకింద, ఆడిటోరియంలో తరగతులు నిర్వహించాల్సిన దుస్థితి. పాఠశాలలో నాడు–నేడులో భాగంగా 2021లో రూ.2 కోట్ల అంచనాలతో 11 అదనపు గదుల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. స్లాబు దశ వరకు పనులు పూర్తి చేశారు. గోడలకు పూత, ఫ్లోరింగ్, కిటీకిలు, తలుపులు, రంగుల వేయడం పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. పనులు ప్రారంభించి రెండేళ్లు దాటినా గదులు అందుబాటులోకి రాకపోవడంతో గతంలో మాదిరిగానే చెట్ల కింద తరగతులు నిర్వహిస్తున్నారు. మరి కొన్ని తరగతులను అసంపూర్తి గదుల్లోనే నిర్వహించాల్సిన దుస్థితి.

# పండుటాకులకు వైఎస్సార్ పింఛన్ వెలుగులు

'మీ కష్టాలను తెలుసుకుని, మీ జీవితాల్లో వెలుగులు నింపడానికి అహర్నిశలు కృషి చేస్తున్న మంచి మనసున్న నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. నింద్ర మండలం ఎంపీడీఓ కార్యాలయంలో రూ.3 వేలు పెన్షన్ పెంపు వారోత్సవాల్లో భాగంగా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు ఏపీలో మాత్రమే పండుటాకులైన అవ్వాతాతలను తమ బిడ్డలు చూడకపోయినా సీఎం జగనన్న ఒక బిడ్డలా, తమ్ముడిలా, సోదరుడిలా అందరినీ ఆదుకుంటున్నారని తెలిపారు. గతంలో చాలా ప్రభుత్వాలను చూశామని, ఎన్నికల్లో గెలిచేందుకు అలివి కాని హామీలిచ్చి, అధికారం చేపట్టాక చంద్రబాబు ప్రజలను ఎలా మోసం చేశారో కూడా అంతా చూశారన్నారు. కానీ జగనన్న మాత్రం మాట ఇస్తే తప్పరని, ముఖ్యమంత్రిగా సంతకం చేసిన మొదటి రోజు నుంచి ఈ రోజు వరకు సంక్షేమ పథకాలు అన్నీ కూడా ప్రజల ఇళ్ల వద్దకే వలంటీర్ల ద్వారా చేరుతున్నాయని తెలిపారు. పెన్షన్ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేదని, ఎవరికీ లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, వలంటీరే వచ్చి అర్హత ఉంటే పింఛన్ అందేలా చేస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రూ.2,225 నుంచి పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచారని అన్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడి పని చేసే పేదల జీవితాలకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారని మంత్రి రోజా తెలిపారు. మీ బిడ్డలను చదివిస్తున్నాడని, మంచి ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేసిన ఘనత కూడా జగనన్నకే దక్కిందన్నారు. ప్రజల ఇళ్ల వద్దకే ప్రభుత్వ డాక్టర్లు వచ్చి వైద్యసేవలు చేయడం దేశంలోనే ప్రథమమన్నారు. ఏదైనా జబ్బు చేస్తే ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యసేవలు పొందవచ్చన్నారు. మన రాష్ట్రానికి గతంలో చాలామంది ముఖ్యమంత్రులుగా పని చేశారని, కానీ ఎవరైనా సీఎం జగనన్న లాగా మీ ఇళ్ల వద్దకు వచ్చి సంక్షేమ పథకాలు అందించారా ? అని ప్రశ్నించారు. ఈ సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలంతా మరోమారు వైఎస్సార్‌సీపీని ఆదరించాలన్నారు. మండలంలో 482 మంది పింఛన్ తీసుకుంటున్నారని మంత్రి



చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, మండల ప్రత్యేకాధికారి సతీష్‌కుమార్, ఎంపీడీఓ అరుణ, తహసీల్దార్ భగవతి, కోఆప్షన్ సభ్యులు అనిల్, ఎంపీటీసీ వి జేష్, సర్పంచ్ బాబురెడ్డి, జిల్లా కార్యదర్శి మేరి, కన్వీనర్ వేణురాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, నాయకులు రామచంద్రారెడ్డి, చంద్రబాబు పాల్గొన్నారు.

### ఖాజీపేట-బల్లార్ష మూడో

# రైల్వేలైన్ పనులతో పలు రైళ్లు రద్దు

## తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



బెల్లంపల్లి, : ఖాజీపేట నుంచి బల్హార్ష వరకు మూడో రైల్వేలైన్ ట్రాక్ పనుల్లో భాగంగా పలు రైళ్లను రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సికింద్రాబాద్-కాగజ్‌నగర్, ఖాజీపేట్-కాగజ్‌నగర్, కొత్తగూడెం-బల్హార్ష నడుమ నడిచే రైళ్లను రద్దు చేశారు. కేవలం ఇంటర్‌సిటీ రైలు మాత్రమే నడుస్తోంది. జమ్మికుంటలోని బిజిగిరి షరీఫ్ రైల్వే ట్రాక్ వద్ద మూడో రైల్వే లైన్ పనులు చేపడుతుండగా, కొన్ని రోజులుగా రామగిరి, సింగరేణి, పుష్‌పుల్ రైళ్లను రద్దు చేశారు. తాజాగా.. ఈ నెల 3 నుంచి కాగజ్‌నగర్, భాగ్యనగర్ రైళ్లను సైతం రద్దు చేయడంతో రాకపోకలకు ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. అనేక మంది బెల్లంపల్లి నుంచి కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్, భాగ్యనగర్ రైళ్లలోనే ప్రయాణిస్తుంటారు. ఇక వ్యా పారులతో పాటు పలువురు ఉద్యోగులు సికింద్రాబాద్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రెండు రైళ్లను మాత్రం ఈ నెల 13వ తేదీ తర్వాత పున:రుద్ధరించనున్నట్లు బెల్లంపల్లి రైల్వే అధికారులు తెలిపారు. పండుగ ముందు రైళ్లు నడవకపోవడంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నిత్యం రద్దీగా ఉండే బెల్లంపల్లి రైల్వేస్టేషన్ నిర్మానుష్యంగా మారింది. ఒకటి, రెండవ ప్లాటుఫాంలు వెలవెలబోతున్నాయి. టికెట్ కౌంటర్ ఖాళీగా దర్శనమిస్తోంది. ఆటోలకు గిరాకీ లేకుండా పోయింది. రైళ్ల రద్దుతో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసి పోతున్నాయి.

### కనుల పండువగా

# శ్రీరాముని అక్షింతల శోభాయాత్ర



ఒబ్బెన : గోలేటి గ్రామ పంచాయతీలో అయోధ్య రామ మందిర తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీరాముని అక్షింతలు, శ్రీరాముని ప్రతిమల శోభాయాత్ర కనుల పండువగా సాగింది. గోలేటిలోని హనుమాన్ మందిరం నుంచి గోలేటిటౌన్‌షిప్ కార్మిక కాలనీలో గల కోదండ రామాలయం వరకు సాగింది. మహిళలు మంగళహారతులతో తరలివచ్చారు. పూజలు నిర్వహించి శ్రీ రాముని అక్షింతలు తీసుకున్నారు. 22న అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా భక్తులంతా తమ ఇండ్ల వద్ద 5 దీపాలు వెలిగించి కోదండ ఆలయానికి రావాలని అర్చకుడు సంతోష్‌శర్మ పేర్కొన్నారు. బెల్లంపల్లి ఏరియా జీఎం రవిప్రసాద్, ఎస్‌వోటు జీఎం మచ్చగిరి నరేందర్ ప్రత్యేక పూజలు చేసి.. అక్షింతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గోలేటి గ్రామ సర్పంచ్ పోటు సుమలత, మాజీ సర్పంచ్ సోల్లు లక్ష్మి, మాజీ ఎంపీటీసీ సురేందర్‌రాజు, మాజీ ఉపసర్పంచ్ రవినాయక్, ఆలయ మాజీ కార్యదర్శి సంగెం ప్రకాశ్‌రావు, మాజీ కోశాధికారి దాసరి సాంబగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, బీజేపీ అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులుగౌడ్, తీర్థ క్షేత్ర ట్రస్ట్ గోలేటి కార్యదర్శి సంతోష్‌శర్మ, సహ సంయోజక్ విజయ్‌కుమార్, సభ్యులు గోలెం విలాస్, పత్తెం రాజు, పోతురాజుల భీమేశ్, పంబాల శ్రీనివాస్, పరికిపండ్ల సత్యనారాయణ, కేసరి కిషన్‌గౌడ్, లింగమూర్తి, జటంగుల సంజయ్, శ్రీరాం, రాజశేఖర్, సంతోశ్, సతీశ్, శ్రీకాంత్ ఉన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణకు పకడ్బందీ చర్యలు



బెల్లంపల్లి : మాదకద్రవ్యాల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య అన్నారు. స్థాని క పద్మశాలీ భవన్‌లో బెల్లంపల్లి పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడా రు. యువత గంజాయికి అలవాటు పడి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. యువత ఖాళీగా ఉండడం వల్లే అనేక వ్యసనాలకు అలవాటు పడిపోతున్నారని చెప్పారు. యువత చదువుపై దృష్టి సారించాలని, సమ యం దొరికితే మంచి స్నేహితులను కలుస్తూ సమాజంపై అవగాహన పెంచుకోవాలన్నారు. క్రీడలకు తగిన ప్రాధాన్యతనిస్తూ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని సూచించారు. ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలు అమ్మితే తమకు సమాచారమందించాలని కోరారు. బెల్లంపల్లిరూరల్, మందమర్రి సీఐలు రాజ్‌కుమార్‌గౌడ్, మహేందర్‌రెడ్డితో పాటు సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# పత్తి నిల్వలపై జర భద్రం..!



పత్తి చేతికి వచ్చే ముందు, ఏరిన పత్తిని నిల్వ చేసినప్పుడు అగ్ని ప్రమాదాలపై జాగ్రత్తలు తీసుకోకపోతే తీవ్రంగా నష్టం జరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా గ్రామాల్లో నిండుగా తెల్లబంగారం నిల్వలు దర్శనమిస్తున్నాయి. ఇం డ్లు, ఇంటి సమీపంలో నిల్వ చేశారు. గతంలో పత్తి నిల్వలో సరైన అవగాహన లేక అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి పత్తితో పాటు ఇండ్లు దగ్ధమై రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. అగ్ని ప్రమాదాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పత్తిని నిల్వ చేసిన ప్రదేశంలో వేలాడుతున్న కరెంటు తీగలు లేకుండా చూసుకోవాలి. సేకరించిన పత్తిని ఎప్పటికప్పుడు మార్కెట్‌కు తరలిస్తే మేలు. ఇంటికి తీసుకురాకుండా సాధ్యమైనంత వరకు ఆరు బయటనే నిల్వ చేయాలి కరెంటు తీగల సమీపంలో నిల్వచేయవద్దు పత్తి నిల్వల వద్ద నేగళ్లు, చలి మంటలు వేయ కుండా చూసుకోవాలి పత్తి నిల్వలకు పిల్లలను దూరంగాఉంచాలి. సిగరేట్, బీడి తాగే వారు సమీపంలో రాకుండా చూడాలి పత్తిని లారీల్లో డీసీఎంలో లోడింగ్ చేసే ముందు గ్రామంలోని విద్యుత్ తీగల ఎత్తును చూసుకోవాలి విద్యుత్ తీగల కింద నుంచి పత్తి తీసుకుని పోయేముందు జాగ్రత్తగా ఉండాలి పత్తి నిల్వ చేసే అందుబాటులో నీటి వసతి తప్పనిసరిగా ఉండేలా చూసుకోవా లి నిల్వలపై ఎప్పటికప్పుడు కవర్లతో కప్పి ఉండేలా చూసుకోవాలి

# బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనకు అంకితభావంతో పనిచేయాలి





శ్రీరాంపూర్, : సింగరేణి సంస్థ నిర్దేశించిన 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్(సీఅండ్ఎండీ) ఎన్ బలరాం పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి జీఎంలు, డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సింగరేణిని దేశంలోనే అగ్రస్థాయి కంపెనీగా నిలిపేందుకు ప్రతి ఉద్యోగీ తమవంతు బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని చెప్పారు. దేశ ఇంధన అవసరాలకనుగుణంగా, రానున్న వేసవి నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉంచాలని, ఇందుకోసం ప్రతి రోజూ 2.24 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని కోరారు. రోజుకు 15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని ఆదేశించారు. అడ్రియాలా లాంగ్‌వాల్ ప్రాజెక్టు సహా కంటీన్యూయస్ మైనర్లు, సీహెచ్‌పీలపై సమీక్షించారు. ఉత్పత్తి, ఉత్పాదకతపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది మొదటి 9 నెలల్లో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు అశాజనకంగా ఉన్నాయన్నారు. బొగ్గు ఉత్పత్తి 5.15 శాతం వృద్ధితో 49.66 మిలియన్ టన్నులు, రవాణాలో 8 శాతం వృద్ధితో 51 మిలియన్ టన్నులు, ఓవర్ బర్డెన్ తొలగింపులో 6 శాతం వృద్ధితో 306.6 మిలియన్ క్యూబిక్ మీటర్ల మేర లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న 3 నెలల్లోనూ సమష్టిగా లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన ప్రాజెక్టులను ప్రారంభించడంలో ఎదురవుతున్న అవాంతరాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ, ఇతర అనుమతులపై ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. ఒడిశాలోని నైనీ బ్లాక్‌లో సాధ్యమైనంత త్వరగా ఉత్పత్తిని ప్రారంభించేందుకు ఆ రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడుతామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఒడిశా ప్రభుత్వంతో మాట్లాడుతామని చెప్పారని తెలిపారు.

# ప్రమాదాలను నివారించాలి..



కామారెడ్డి, : జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులోరోడ్డు భద్రతపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని సూచించా రు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో పోలీసు కళాబృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. దాబాల్లో పనిచేసేవారికి, యువతకు ప్రథమ చికిత్స, సీపీఆర్‌పై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. జాతీయ ప్రాధికార సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సీఎస్ రావు, డీఎస్పీ ప్రకాశ్, ఆర్అండ్‌బీ డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, ఆర్టీవో వాణి, డీఎంహెచ్‌వో లక్ష్మణ్ సింగ్, జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ముసాయిదా.. విడుదల



ఆదిలాబాద్ : జిల్లాలోని రెండు నియోజకవర్గాల పరిధిలో 4,49,980 మంది ఓటర్లున్నట్లుగా అధికారులు తే ల్చారు. ఇందులో పురుష ఓటర్లు 2,20,107 మంది, మహిళా ఓటర్లు 2,29,865 మంది, ఇతరులు 8 మంది ఉన్నారు. పురుష ఓటర్లతో పోలిస్తే మహిళా ఓటర్లు 9758 మంది ఎక్కువగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం -2024లో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్‌రాజ్ శనివారం విడుదల చేశారు. ఈ జాబితాను కలెక్టర్ కార్యాలయం, ఆదిలాబాద్, బోథ్ రిటర్నింగ్ అధికారులైన ఆర్డీవో కార్యాలయాలు, జిల్లాలోని ఆయా తహసీల్దార్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించనున్నారు. అలాగే బూత్ లెవల్ అధికారుల (బీఎల్ఓ)ల వద్ద కూడా జాబితాను అందుబాటులో ఉంచనున్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గతేడాది అక్టోబర్ 4న విడుదల చేసిన ఓటర్ల జాబితాతో పోల్చితే జిల్లాలో 7,542 మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారు. ఇందులో ఆదిలాబాద్ నియోజకవర్గంలో 5,868 మంది, బోథ్ నియోజకవర్గంలో 1,674 మంది ఉన్నారు. ముసాయిదా జాబితా ప్రకారం ఆదిలా బాద్ నియోజకవర్గంలో 2,41,616 మొత్తం ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 1,18,666 మంది, మహిళలు 1,22,944, ఇతరులు ఆరుగురు ఉన్నారు.ఇక బోథ్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,08,364 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 1,01,441, మహిళలు 1,06,921, ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఈ నెల6 నుంచి 22 వరకు ఓటరు జాబితాలో మా ర్పులు, చేర్పులకు సంబంధించి అభ్యంతరాలను స్వీకరిస్తారు. అలాగే 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు కొత్తగా ఓటరు నమోదు చేసుకునేందుకు కూడా దరఖాస్తులు స్వీకరిస్తారు. మార్పులు, చేర్పులు, అభ్యంతరాలతో పాటు ఓటర్ల నమోదు కోసం ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. అభ్యంతరాలు, క్లెయిమ్స్‌ను ఫిబ్రవరి 2నుంచి 24వ తేదీ వరకు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తారు. ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రకటించనున్నట్లుగా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. అర్హులైన యువత బీఎల్‌వోల ద్వారా ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# రేషన్‌కార్డుంటే 'ఉజ్వల'ఉచితం




కైలాస్‌నగర్: రేషన్‌కార్డు ఉండి, ఇప్పటి వరకు గ్యాస్ కనెక్షన్ లేని పేదలకు ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఎల్‌పీజీ కనెక్షన్ ఉచితంగా అందజేయనున్నట్లు అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరం వద్ద ఓ ప్రైవేట్ ఇండెన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా అర్హులైన తొమ్మిది మందికిగ్యాస్ కనెక్షన్ ప్రొసీడింగ్ అందజేశారు. డీఎస్‌వో కిరణ్‌కుమార్‌తో కలిసి కనెక్షన్ మంజూరు పత్రాలతో పాటు సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటి వరకు 36,098 మందికి ఉజ్వల కనెక్షన్ అందజేశామన్నారు. ఇంకా అర్హులున్నట్‌లైతే సమీపంలోని గ్యాస్ ఏజెన్సీలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏజెన్సీ మేనేజర్‌తో పాటు పౌరసరఫరాలశాఖ డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో తప్పులు దొర్లొద్దు



కైలాస్‌నగర్: ప్రజాపాలనలో భాగంగా స్వీకరించిన దరఖాస్తుల వివరాలు ఆన్‌లైన్‌లో తప్పులు దొర్లకుండా నమోదు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని జెడ్పీ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, కంప్యూటర్ ఆపరేటర్లకు దరఖాస్తుల వివరాల నమోదుపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దరఖాస్తుల నమోదును పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా ఈనెల 17 వరకు ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. దరఖాస్తులు గల్లంతు కాకుండా జాగ్రత్త వహించి భద్రపరచాలని, నిర్లక్ష్యం వహిస్తే ఆపరేటర్‌తో పాటు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్ వినోద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డాటా ఎంట్రీ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఆపరేటర్ల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గణపతి, మున్సిపల్ కమిషనర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగింపు



కై లాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాల వద్ద గల షెడ్ల ఆక్రమణలను మున్సిపల్ సిబ్బంది తొలగించేశారు. వీధి వ్యాపారుల సౌకర్యార్థం మున్సిపల్ ఆధ్వర్యంలో డైట్ కళాశాల ప్రహరీని ఆనుకుని 57 షెడ్లు నిర్మిస్తున్నారు. అయితే పనులు కొద్ది రోజులుగా నిలిచిపోయాయి. గమనించిన కొంత మంది వ్యాపారులు ఎలాంటి అనుమతి లేకుండా వెదురు తడకలు, గ్రీన్‌మ్యాట్‌తో షెడ్లను ఆక్రమించుకున్నారు. కమిషనర్ శైలజ ఆదేశాల మేరకు వేకువజామునే ట్రాక్టర్లు, పొక్లెయిన్లతో డైట్ కళాశాల వద్దకు చేరుకున్న బల్దియా సిబ్బంది ఆక్రమణలు పూర్తిగా తొలగించారు. అక్కడి సామగ్రిని ట్రాక్టర్లతో డంపింగ్‌యార్డుకు తరలించారు. శాంతిభద్రతల పరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి అర్హులకు కేటాయించాలని చిరు వ్యాపారులు కోరుతున్నారు. ముందస్తు నోటీసులు లేకుండా తాము చేపట్టిన నిర్మాణాలను మున్సిపల్ అధికారులు తొలగించడం సరికాదని పలువురు వీధి వ్యాపారులు పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్‌లోవారు మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని మల్టీపర్పస్ గ్రౌండ్ పక్కన తాము అనేక ఏళ్లుగా వ్యాపారాలు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో మున్సిపల్ అధికారులు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా తాము ఏర్పాటు చేసుకుంటున్న నిర్మాణాలు తొలగించి, మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారని వాపోయారు. వ్యాపారానికి వీలైన స్థలాన్ని కేటాయించాలన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఇందులో వీధి వ్యాపారులు కృష్ణశర్మ, రవి, దస్తగిర్, షేక్ ఆరీఫ్, తదితరులున్నారు.

## మానసికోల్లాసం కోసం వనభోజనాలు

నిర్మల్: ఆర్టీసీ ఉద్యోగుల మానసికోల్లాసం కోసం వనభోజనాల కార్యక్రమం చేపట్టినట్లు డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి అన్నారు. నిర్మల్ ఆర్టీసీ డిపోలో వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఒత్తిడి ఎదుర్కొనే ఉద్యోగులకు కొద్దిపాటి ఉపశమనం కలిగించాలని వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఏసీసీ చీఫ్‌గా మూడోసారి ఎన్నికైన

## జై షా.. ఆ పదవికి పోటీ లేనట్టేనా..?

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సెక్రటరీ జై షా మరోసారి ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. ఏసీసీ చైర్మన్‌గా ఎన్నికవడం జై షాకు ఇది వరుసగా మూడోసారి కావడం గమనార్హం.

శ్రీలంక క్రికెట్ అధ్యక్షుడు షమ్మి సిల్వ జై షా అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించగా ఏసీసీ సభ్యులంతా దానికి మద్దతు పలికారు. ఇండోనేషియాలోని బాలి వేదికగా జరిగిన ఏసీసీ వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం)లో జై షాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఏసీసీ ప్రకటించింది.

జై షా తొలిసారి 2021లో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు నజ్ముల్ హసన్ వారసుడిగా ఈ బాధ్యతలు చేపట్టాడు. జై షా హయాంలో ఏసీసీ.. 2022లో ఆసియా కప్ టీ20, 2023లో వన్డే ఫార్మాట్ లలో ఈ టోర్నీని విజయవంతంగా నిర్వహించారు. ఏసీసీ చైర్మన్‌గా ఎన్నికవడంపై జై షా స్పందిస్తూ.. 'ఏసీసీ బోర్డు నాపై నమ్మకముంచినందుకు ధన్యవాదాలు. ఆసియాలో ఇంకా ఈ క్రీడ (క్రికెట్)ను విస్తరించేందుకు మా వంతు కృషి చేస్తాం..' అని అన్నాడు. జై షా హయాంలో బంగ్లాదేశ్, ఇండియా, పాకిస్తాన్, శ్రీలంకలు క్రికెట్



పవర్ హౌస్‌గా మారాయని షమ్మి సిల్వ తెలిపాడు.

వాస్తవానికి జై షా ఏసీసీ చైర్మన్ పదవితో పాటు బీసీసీఐ సెక్రటరీగానూ వైదొలుగుతాడని, ఆయన ఈ ఏడాది నవంబర్‌లో అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తాడని వార్తలు వచ్చాయి. కానీ తాజాగా జై షా ఏసీసీ చైర్మన్‌గా మూడోసారి ఎన్నికవడంతో మరి ఐసీసీ చైర్మన్ పరిస్థితి ఏంటని, జై షా ఆ పోటీ నుంచి తప్పుకున్నాడా..? అని క్రికెట్ వర్గాలలో వాదనలు వినిపిస్తున్నాయి.

# 27 ఏండ్ల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై వెస్టిండీస్ తొలి

## విజయం.. జోసెఫ్‌పై కేటీఆర్ ప్రశంసలు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్: వెస్టిండీస్ నయా సంచలనం షామర్ జోసెఫ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసలు కురిపించారు.

27 ఏండ్ల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై వెస్టిండీస్ తొలి విజయం సాధించడంలో కీలకంగా వ్యవహరించిన జోసెఫ్‌ను ఎక్స్(ట్విటర్)లో ఆయన అభినందించారు. 'షామర్ జోసెఫ్ ఎంత అద్భుతమైన కథ నీది! ఈ నయా సంచలనం కోసం క్రికెట్ ప్రపంచం, బ్యాటర్లందరూ సిద్ధమై ఉండండి. గబ్బాలో ఆసీస్‌ను ఓడించిన విండీస్ మ్యాచ్ హైలెట్స్ చూశాను. ఫాస్ట్‌బౌలర్లు ఈ ప్రదర్శన చూసేందుకు ఆసక్తి కనబరుస్తారు' అని ట్వీట్ చేశారు. అరంగేట్రం మ్యాచ్‌లోనే సంచలన ప్రదర్శనతో జోసెఫ్ క్రికెట్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే.



సామాన్య సెక్యూరిటీ గార్డ్ నుంచి జోసెఫ్ ఇంటర్నేషనల్ స్టార్‌గా ఎదిగిన వైనం ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నది.

# ఈ కారణంగానే మయాంక్ అగర్వాల్‌కు అస్వస్థత..

## వారిపై కేసు పెట్టిన క్రికెటర్

విమానంలో కర్ణాటక కెప్టెన్ మయాంక్ అగర్వాల్ అస్వస్థతకు గురి కావడానికి అసలు కారణం వెల్లడైంది. నివేదికల ప్రకారం, మయాంక్ అగర్వాల్ ద్రవాన్ని నీరుగా భావించి తాగాడు. దీని కారణంగా అతను అనారోగ్యానికి గురయ్యాడు. ప్రస్తుతం అతని పరిస్థితి బాగానే ఉంది. మయాంక్ అగర్వాల్ అధికారికంగా ఫిర్యాదు చేశారు. మయాంక్ అగర్వాల్ ఢిల్లీకి వెళ్లే విమానంలో అగర్తల నుంచి రాజ్‌కోట్‌కు ప్రయాణించాల్సి ఉంది. కానీ అకస్మాత్తుగా అతనికి గొంతు నొప్పి, నోటిలో మంట మొదలైంది. ఆ తర్వాత భారత బ్యాట్స్‌మన్ వెంటనే అగర్తలాలో సమీపంలోని ఆసుపత్రిలో చేరాడు. మయాంక్ అగర్వాల్ ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని చెబుతున్నారు. త్రిపుర ఎస్పీ వెస్ట్ కిరణ్ కుమార్ పీటీఐతో మాట్లాడుతూ.. మయాంక్ అగర్వాల్ ఆరోగ్యంపై అప్‌డేట్ ఇస్తూ 'అంతర్జాతీయ ఆటగాడు మయాంక్ అగర్వాల్ పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది. అయితే, ఈ విషయంపై దర్యాప్తు చేయాలని అతని మేనేజర్ ఫిర్యాదు చేశారు' అంటూ తెలిపాడు.

**రంజీ ట్రోఫీలో కర్ణాటక కెప్టెన్‌గా మయాంక్ అగర్వాల్..**


మయాంక్ అగర్వాల్ ప్రస్తుతం రంజీ ట్రోఫీలో కర్ణాటక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అతని కెప్టెన్సీలో, జట్టు మొదటి 4 మ్యాచ్‌లలో



2 గెలిచింది. ఒక మ్యాచ్ ఓడిపోయింది. అయితే ఒక మ్యాచ్ డ్రా అయింది. ప్రస్తుత రంజీ ట్రోఫీలో అతని ఆరంభం ఫర్వాలేదు. పంజాబ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ ఖాతా తెరవలేకపోయిన అతడు.. ఆ తర్వాత 2 అద్భుత సెంచరీలు, 1 అర్ధ సెంచరీ సాధించాడు. 4 మ్యాచ్‌లు ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో 310 పరుగులు చేశాడు. మయాంక్ అగర్వాల్ భారత జట్టు తరపున 21 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో, అతను 4 సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలతో సహా 1488 పరుగులు చేశాడు. మయాంక్ రెండేళ్ల క్రితం భారత్ తరపున టెస్టు మ్యాచ్‌లు ఆడాడు.

# మూడు ఫార్మాట్ల కెప్టెన్సీ ఒకరికే బెటర్:

## షాహిద్ అఫ్రిది



ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఆ దేశ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది కీలక సూచనలు చేశాడు. ప్రస్తుతం టెస్టులు, టీ20లకు వేర్వేరు ఆటగాళ్లను కెప్టెన్‌గా నియమించడం సరైంది కాదని పేర్కొన్నాడు. మూడు ఫార్మాట్లకు ఒకరినే సారథిగా నియమించాలని సూచించాడు. ప్రస్తుతం షాహిన్ అఫ్రిదిని టీ20 కెప్టెన్‌గా నియమించగా..

షాద్ మసూద్‌కు టెస్టు సారథ్యం అప్పగించింది.

"పీసీబీ తప్పనిసరిగా కఠిన నిర్ణయం తీసుకోవాలి. మూడు ఫార్మాట్లకు కలిపి ఒకరికే కెప్టెన్సీ ఇవ్వాలి. వైస్ కెప్టెన్‌గా ఎవరినీ నియమించాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం పీసీబీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న వ్యక్తి ప్రతి ఆటగాడికి దీని గురించి చెప్పాలి. ఇప్పుడు పాక్ క్రికెట్ డైరెక్టర్‌గా ఉన్న మహమ్మద్ హాఫీజ్‌పై మీరు నమ్మకం ఉంచితే అతడికి పూర్తికాలం కాంట్రాక్ట్ ఇవ్వాలి. అంతేకానీ, ఒకే ఒక్క సిరీస్‌తో అతడి సత్తాపై నిర్ణయానికి రాకూడదు.

ఇదే సూత్రం కెప్టెన్ విషయంలోనూ వర్తించాలి. కనీసం మూడేళ్ల పాటు బాధ్యతలు అప్పగిస్తేనే వారి సామర్థ్యం ఏంటనేది తెలుస్తుంది.

మరికొద్ది నెలల్లో టీ20 ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీలో చాలా సవాళ్లు ఎదురవుతాయి. టైటిల్ కోసం ప్రతి జట్టూ తీవ్రంగా పోరాడతాయి. అందుకే, ఇలాంటి సమయంలో కెప్టెన్ల మార్పు అనేది సరైంది కాదు. వారికి సమయం ఇచ్చి తీరాలి. జట్టులోనూ పెద్దగా మార్పులు చేయకుండా ఉండాలి. వారిలో ఆత్మవిశ్వాసం కలిగిస్తేనే పూర్తిస్థాయి ఆట బయటకొస్తుంది. టీ20ల్లో ఫఖర్ జమాన్, సయామ్ ఆయుబ్ ఓపెనింగ్ చేస్తే బాగుంటుంది" అని అఫ్రిది వ్యాఖ్యానించాడు.

అంతర్జాతీయ టీ20ల్లో మహమ్మద్ రిజ్వాన్ – బాబర్ అజామ్‌ల జోడీ అత్యుత్తమంగా నిలిచింది. ఇప్పుడు వారిద్దరూ ఓపెనర్లుగా రావడం లేదు. దీనిపై పాక్ మాజీల్లో కొందరు విమర్శలు గుప్పిస్తుండగా.. మరికొందరు మార్పు చేయడం మంచిదేనంటున్నారు. ఇప్పుడు అఫ్రిది కూడా ఓపెనింగ్ జోడీపై కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# వైజాగ్‌లో అడుగుపెట్టిన టీమిండియా..

## గెలుపే లక్ష్యంగా ప్రాక్టీస్ షురూ..

ప్రస్తుతం భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరుగుతోంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌లో 1–0 ఆధిక్యంలో నిలిచింది.

ఇప్పుడు ఈ సిరీస్‌లో రెండో మ్యాచ్ ఫిబ్రవరి 2న విశాఖపట్నంలో జరగనుండగా, ఈ మ్యాచ్‌లో విజయం సాధించి సిరీస్‌లో విజయం ఖాతా తెరవాలనే ఉద్దేశ్యంతో టీమిండియా హైదరాబాద్ నుంచి నేరుగా విశాఖపట్నంలో అడుగుపెట్టింది. BCCI తన అధికారిక X ఖాతాలో టీమిండియా ఆటగాళ్లు విశాఖపట్నం పర్యటనకు వెళ్లే వీడియోను షేర్ చేసింది. రోహిత్ శర్మ, రవి అశ్విన్, కుల్దీప్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్ ఇతర ఆటగాళ్లు ఈ వీడియోలో ఉన్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వరకు టీమ్ ఇండియా ప్రయాణాన్ని వీడియోలో చూపించారు. విశాఖపట్నం డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఏసీఏ–వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో టీమిండియా రికార్డు అద్భుతంగా ఉంది. ఈ మైదానంలో భారత జట్టు ఇప్పటి వరకు రెండు టెస్టు మ్యాచ్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. 2016లో ఈ మైదానంలో ఇంగ్లండ్‌తో భారత్ తొలి టెస్టు మ్యాచ్ ఆడింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 246 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత అదే మైదానంలో దక్షిణాఫ్రికాను భారీ తేడాతో ఓడించింది.

జడేజా, రాహుల్ అందుబాటులో లేరు

నిజానికి హైదరాబాద్‌లో జరుగుతున్న తొలి టెస్టు నాలుగో రోజు రవీంద్ర జడేజా గాయపడ్డాడు. భారత్ రెండో ఇన్నింగ్స్‌లో పరుగు కోసం పరుగులు తీస్తున్న జడేజా.. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ అద్భుత త్రోలో రనౌట్ అయ్యాడు. అతనితో పాటు, KL రాహుల్ కూడా



గాయంతో ఇద్దరూ రెండవ టెస్ట్ మ్యాచ్‌కు దూరమయ్యారు. ఈ ఇద్దరి స్థానంలో సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్‌లు ఎంపికయ్యారు.

రెండో టెస్టుకు టీమిండియా:

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యస్సావి జైస్వాల్, శ్రేయాస్ అయ్యర్, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), ధ్రువ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, జస్ప్రీత్ బుమ్రా, సర్ఫరాజ్ ఖాన్, వాషింగ్టన్ సుందర్, సౌరభ్ కుమార్.

టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లండ్ జట్టు:

బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రాలీ, బెన్ డకెట్, రెహాన్ అహ్మద్, డేన్ లారెన్స్, జానీ బెయిర్‌స్టో (వికెట్ కీపర్), షోయబ్ బషీర్, బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), జేమ్స్ ఆండర్సన్, గస్ అట్కిన్సన్, టామ్ హార్లీ, జాక్ లీచ్ , ఒల్లీ పోప్, జో రూట్, మార్క్ వుడ్.

# రెజ్లింగ్‌లో 'నకిలీ సర్టిఫికెట్ల' కలకలం..


## పోస్ట్ చేసిన సాక్షి మలిక్

ఇంటర్నెట్ డెస్క్: లైంగిక వేధింపుల ఆరోపణలు, కొత్త అధ్యక్షుడి ఎన్నిక వివాదాస్పదమవడం వంటి కారణాలతో గత కొంతకాలంగా భారత రెజ్లింగ్ సమాఖ్య వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే.

తాజాగా దీనిపై మరో దుమారం మొదలైంది. నిబంధనలకు విరుద్ధంగా జాతీయ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించి 'నకిలీ సర్టిఫికెట్లు' ఇస్తున్నారంటూ ఒలింపిక్ పతక విజేత, ప్రముఖ రెజ్లర్ సాక్షి మలిక్ ఆరోపించింది. ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆమె.. దీనిపై చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను కోరింది. అసలేం జరిగిందంటే..

గత డిసెంబరులో కొత్తగా ఎన్నికైన డబ్ల్యూఎఫ్ఐ పాలక వర్గాన్ని మూడు రోజులకే క్రీడల శాఖ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో ప్రస్తుతం ఈ సమాఖ్య రోజువారీ కార్యకలాపాలను కేంద్రం నియమించిన అడ్‌హక్ కమిటీ పర్యవేక్షిస్తోంది. అయినప్పటికీ సస్పెన్షన్‌కు గురైన డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్ సింగ్ నిబంధనలకు విరుద్ధంగా జాతీయ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించారంటూ సాక్షి ఆరోపించింది.

"బ్రిజ్‌భూషణ్ అనుచరుడు సంజయ్ సింగ్‌ను కేంద్రం సస్పెండ్ చేసినా.. ఆయన మాత్రం తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు. వాస్తవానికి క్రీడల మంత్రిత్వ శాఖ ఫిబ్రవరిలో జైపుర్ వేదికగా జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించనుంది. ఈలోపే సంజయ్.. సమాఖ్యపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నించారు. పుణెలో ఈ టోర్నీని నిర్వహించి క్రీడాకారులకు నకిలీ సర్టిఫికెట్లు ఇచ్చారు. సస్పెండ్ అయిన వ్యక్తి సమాఖ్య నిధులను ఎలా దుర్వినియోగం చేస్తారు? రేపు ఈ సర్టిఫికెట్లతో ఆటగాళ్లు ఉద్యోగాలకు వెళ్తే వారికి సమస్యలు తప్పవు.




వారి తప్పు లేకపోయినా కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని సాక్షి మలిక్ తన పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనిపై క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ చర్యలు తీసుకోవాలని, ఆటగాళ్ల భవిష్యత్తు నాశనం కాకుండా కాపాడాలని ఆమె అభ్యర్థించింది.

లైంగిక వేధింపుల ఆరోపణలతో బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా సాక్షి, బజ్‌రంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ తదితర రెజ్లర్లు పోరాటం చేసిన సంగతి తెలిసిందే.

కానీ.. డిసెంబరు 21న జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా బ్రిజ్‌భూషణ్ నమ్మిన బంటు సంజయ్ గెలిచారు. అయితే, నియమావళికి విరుద్ధంగా కొత్త పాలక మండలి అండర్–15, 20 జాతీయ ఛాంపియన్‌షిప్స్ తేదీలను ప్రకటించడం తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో డబ్ల్యూఎఫ్ఐను క్రీడల శాఖ సస్పెండ్ చేసింది. మరోవైపు, సంజయ్ సింగ్ ఎన్నికను నిరసిస్తూ సాక్షి ఆటకు వీడ్కోలు పలకగా.. బజ్‌రంగ్ పద్మశ్రీ పురస్కారాన్ని వెనక్కి ఇచ్చేశాడు.

# వరుసగా ఐదు సెంచరీలు.. బాలీవుడ్ డైరెక్టర్

## కొడుకు దూకుడు మామూలుగా లేదు

బాలీవుడ్‌లో ఈ మధ్యే 12th ఫెయిల్ మూవీతో సక్సెస్ సాధించిన డైరెక్టర్ విధు వినోద్ చోప్రా తనయుడు అగ్ని చోప్రా రంజీ ట్రోఫీలో వరుసగా ఐదో సెంచరీ కొట్టడం విశేషం. తొలిసారి ఈ మెగా డొమెస్టిక్ టోర్నీలో ఆడుతున్న అగ్ని.. మిజోరం తరఫున ఈ సీజన్ లో వరుసగా ఐదో సెంచరీతో రికార్డు క్రియేట్ చేశాడు. ఈ వరల్డ్ రికార్డు సెంచరీ గురించి అగ్ని తల్లి అనుపమ చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. తల్లిగా గర్వంగా ఫీలవుతున్నట్లు ఆమె చెప్పింది.

అగ్ని ఆన్ ఫైర్

పేరులోనే కాదు ఆటలోనూ తాను అగ్నినే అని నిరూపిస్తున్నాడు విధు వినోద్ చోప్రా, అనుపమ చోప్రా తనయుడు అగ్ని చోప్రా. ముంబై జట్టులో చోటు దొరక్క.. మిజోరం తరఫున రంజీ ట్రోఫీ బరిలో దిగాడు. ప్రస్తుతం మేఘాలయతో కెరీర్లో నాలుగో ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్ లో అగ్ని 90 బంతుల్లోనే 105 పరుగులు చేశాడు. అందులో 13 ఫోర్లు, 4 సిక్స్ లు ఉన్నాయి. అగ్ని సెంచరీతో మిజోరం తొలి ఇన్నింగ్స్ లో 359 రన్స్ చేసింది.

అదిరిపోయిన అగ్ని రంజీ అరంగేట్రం

అగ్ని చోప్రా రంజీ ట్రోఫీ అరంగేట్రం అదిరిపోయింది. నాలుగు మ్యాచ్ లలోనే అతడు ఐదు సెంచరీలు బాదడం విశేషం. సిక్కింతో తొలి



మ్యాచ్ లో నే తొలి ఇన్నింగ్స్ లో 166, రెండో ఇన్నింగ్స్ లో 92 రన్స్ చేశాడు. అయినా ఆ మ్యాచ్ లో మిజోరం మాత్రం ఓడిపోయింది. తర్వాత రెండో మ్యాచ్ లో నాగాలాండ్ తో మరో సెంచరీ చేశాడు. తొలి ఇన్నింగ్స్ లో 164, రెండో ఇన్నింగ్స్ లో 15 రన్స్ చేయడం విశేషం. ఇక అరుణాచల్‌ప్రదేశ్ తో మూడో మ్యాచ్ లో తొలి ఇన్నింగ్స్ లో 110, రెండో ఇన్నింగ్స్ 10 రన్స్ చేశాడు. తాజాగా మేఘాలయతో రెండు ఇన్నింగ్స్ లోనూ సెంచరీలు చేశాడు. తొలి ఇన్నింగ్స్ లో 105, రెండో ఇన్నింగ్స్ లో 101 రన్స్ చేయడంతో మేఘాలయను 191 పరుగులతో మిజోరం చిత్తు చేసింది. అగ్ని ఆడిన తొలి నాలుగు మ్యాచ్ లు, 8 ఇన్నింగ్స్ లోనే 767 రన్స్ తో చెలరేగాడు.

నిలకడగా ఆడుతున్న అగ్ని నిజానికి రంజీ ట్రోఫీలో మిజోరం టీమ్ ఎలైట్ లో కాకుండా ప్లేట్ డివిజన్ లో ఉంది. ఈ డివిజన్ లో బలహీనమైన జట్లే ఉంటాయి. అందులోనూ అగ్ని ఇప్పటి వరకూ అన్ని నార్త్ ఈస్ట్ జట్లపైనే ఆడాడు. అయినా కూడా అతని నిలకడ మాత్రం క్రికెట్ పండితులను ఆశ్చర్యపరుస్తోంది. మిజోరం తమ తర్వాతి మ్యాచ్ లో హైదరాబాద్ టీమ్ తో ఆడనుంది. అగ్ని జట్టులోకి వచ్చిన తర్వాత మిజోరం తొలి మ్యాచ్ లో సిక్కింతో ఓడిపోయింది. రెండో మ్యాచ్ లో నాగాలాండ్ తో డ్రా చేసుకుంది. మూడో మ్యాచ్ లో అరుణాచల్ ప్రదేశ్ పై, నాలుగో మ్యాచ్ లో మేఘాలయపై వరుస విజయాలు సాధించింది. ఇప్పుడు హైదరాబాద్ తో మ్యాచ్ లో అగ్ని ఏం చేస్తాడన్నది ఆసక్తి కరంగా మారింది. ఈ మధ్యే 12th ఫెయిల్ మూవీతో పెద్ద సక్సెస్ అందుకున్న విధు వినోద్ చోప్రా ఇప్పుడు తన తనయుడి ఆట చూసి మురిసిపోతున్నాడు.

# మళ్లీ స్పిన్ పిచ్‌కు సిద్ధమే!

### ఇంగ్లండ్ హెడ్ కోచ్ మెకల్లమ్ వ్యాఖ్య

విశాఖపట్నం: రెండో టెస్టులోనూ స్పిన్ పిచ్‌పై సమరానికి సిద్ధమని ఇంగ్లండ్ క్రికెట్ జట్టు హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ అన్నాడు.

స్పిన్నర్ టామ్ హార్లీ మాయాజాలంతో హైదరాబాద్ టెస్టులో గెలిచిన ఉత్సాహంతో ఉన్న ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

ఈ నేపథ్యంలో సిరీస్‌లో మరో పూర్తిస్థాయి స్పిన్ ట్రాక్ ఎదురైనా... తమ దళంలో అందుబాటులో ఉన్న నలుగురు స్పిన్నర్లతో దీటుగా ఎదుర్కొంటామని కోచ్ చెప్పారు. 'ఒకవేళ తొలి టెస్టులాగే వైజాగ్‌లోని పిచ్ కూడా స్పిన్‌కే అనుకూలిస్తే భయపడం. జట్టులోని స్పిన్నర్లు దీన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటారు. షోయబ్ బషీర్ అబుదాబిలో నిరూపించుకున్నాడు. ప్రస్తుతం ఆడే సిరీస్‌లోనూ రాణించే నైపుణ్యం అతనికి ఉంది. తప్పకుండా ఇక్కడ కూడా అతను ప్రభావం చూపుతాడు' అని మెకల్లమ్ అన్నాడు. వైజాగ్ చేరుకున్న ఇరుజట్లు భారత్, ఇంగ్లండ్ జట్లు మంగళవారం సాయంత్రం వైజాగ్ చేరుకున్నాయి. నేరుగా హైదరాబాద్ నుంచి విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఇరుజట్ల ఆటగాళ్లు అక్కడి నుంచి బస చేసే హోటల్‌కు వెళ్లిపోయారు. అనంతరం ఆటగాళ్లంతా ప్రయాణ బడలిక దృష్ట్యా పూర్తిగా హోటల్ గదులకే పరిమితమయ్యారు. ఫిబ్రవరి 2 నుంచి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఏసీఏ–వీడీసీఏ స్టేడియంలో రెండో టెస్టు జరుగుతుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**